వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 24, అక్టోబర్ 2024
16 పేజీలు



## కొనుగోలు కేంద్రాలు పక్బందీగా నిర్వహించాలి



16లో.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద




2 లో..

# యథేచ్ఛగా అకాడమీలు..



పర్మిషన్ ఒక్క కాలేజీ కి ... అకాడమీలు నాలుగు.. ఒక్క కాలేజీ కు పర్మిషన్ తీసుకుని నాలుగు కాలేజీలు నడిపిస్తున్నారు.వాటికి మాత్రం అకాడమీ అని బోర్డు తగిలిచ్చి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఇదంతా ఇంటర్ బోర్డు చూస్తూ ఊరుకోవడం గమనార్హం. దీనికి స్థానిక డి ఐ ఈ ఓ వత్తాసు పలుకుతూ మాకు సంబంధం లేదు అని అనడం అతిశయోక్తి. కనీసం అకాడమీలో ఏమి జరుగుతుంది అని వాకబు చేయక పోవడం దురదృష్టకరం.

చీకటిలో యువత..
చదువు పేరుతో దిగ్బంధం.
పర్మిషన్ ఒక్క కాలేజీకి...
అకాడమీలు నాలుగు..
కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

హన్మకొండ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
చదువు, ర్యాంక్‌ల పేరుతో యువత చీకటిలో మగ్గుతున్నారు. 10 వ తరగతి వరకు గ్రామాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసి ఇంటర్ కోసం నరగానికి చేరుతున్నారు. ఇక్కడ అదే అదనుగా ఇంటర్ కాలేజీల ని వారిని ఏసీ క్లాస్ రూమ్స్ అని మభ్య పెట్టీ లక్షల్లో ఫీజ్‌లు తీసుకొని విద్యార్థులను చీకటి రూం లో బంధిస్తున్నారు. తల్లి దండ్రులకు తప్పుడు సమాచారం ఇస్తూ విద్యార్థులను చీకటి గది లో పెట్టీ బంధించి చదువు చెప్పిస్తున్నారు.

## అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే
# చట్టరిత్యా చర్యలు తప్పవు



16లో..

డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ టౌన్, అక్టోబరు **23** ప్రభాతవార్త :ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ముందస్తు చర్యలలో భాగంగా సీపీ ఆదేశాల మేరకు బుధవారం జనగామ జిల్లాలో బాణాసంచా దుకాణదారులు, రిటైల్‌షాపు, గోడౌన్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ దుకాణాదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు వివరించారు. తాత్కాలిక బాణసంచా విక్రయాలకు అనుమతికోసం ఆసిక్తకలిగిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్‌ఓసీతోపాటు ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లయితే స్థల యజమాని అనుమతిపత్రం..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- సుబేదారి:
కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుదవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు నిర్వాహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంరదాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను..




16లో..

## మైనర్ బాలికపై సీఐ లైంగిక దాడికి యత్నం..!

### సీఐ రవికుమార్పై పాక్సో కేసు నమోదు!

హన్మకొండ జిల్లా బ్యూరో.ప్రభాతవార్త:
16 ఏళ్ల మైనర్ బలికతో అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. పలు మార్లు లైంగిక దాడికి యత్నించినట్లు పేర్కొన్నారు. కాజీపేట్ పోలీస్ స్టేషన్లో బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



2లో..

# యథేచ్ఛగా అకాడమీలు..

మొదటిపేజీ తరువాయి

## అకాడమీలు ఏమి పర్మిషన్ అవసరం లేదు.....

అకాడమీ అని పేరు పెట్టుకొని కొట్లల్ల వ్యాపారం చేస్తున్నారు.అక్కడే తరగతి గదులు, బోజనాలు,పడుకోవటాలు. ఈ అకాడమీలు ఏమి పర్మిషన్ లేకుండా యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు.కనీసం అందులో ఏమి జరుగుతుంది అని తోంది చూసే అధికారే లేదు.

## చీకటిలో మగ్గుతున్న యువత....

అకాడమీ పేరుతో నడుస్తున్న ఇంటర్ కాలేజీలు విద్యార్థుల్లో చదువు పేరుతో దిగ్బంధం అయి గాలి,వెలుతురు లేక చికటిలో మగ్గుతున్నారు. దీంతో యవ్వనంలో లో వృద్యాప్తం వచ్చే అవకాశం ఉంది. ఇంటర్ పూర్తి అయ్యాక శారీరకంగా , మానసికంగా ఎదులు దళ ఆగి మగ్గే అవకాశం ఉంటుంది అని డాక్టర్ లు చెపుతున్నారు.

## కలెక్టర్ జోక్యం చేసుకోవాలి...

హన్మకొండ జిల్లా కేంద్రం లో వున్న అకాడమీ పేరుతో నడుస్తున్న ఇంటర్ కాలేజీలు దందను కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యార్థుల భవిష్యత్ అంధకారం కాకుండా చూస్తారని మానసిక వైద్యులు చెపుతున్నారు.

# వ్యవసాయ డీలర్లకు దేశీ ధృవపత్రాల పంపిణీ

## - పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 - ప్రభాతవార్త:*

వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ దేశీ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు., బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదికలో ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధృవపత్రాల పంపణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పరిధిలో 40 మంది వ్యవసాయ అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. వీరందరూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు., దీనిలో భాగంగా 7వ బ్యాచ్‌లో జిల్లాలోని 40 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్న వారికి దేశీ పేరుతో 12 నెలల డిప్లమా కోర్సు నిర్వహి స్తునర్నామన్నారు. వ్యవసాయ శాఖలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు, శాస్త్రవేత్తలతో వారానికి ఒకరోజు చొప్పున 48 వారాల శిక్షణ ఇస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు గురించి భూసార పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను, నీటి యాజమాన్యం గురించి సభ్యులకు కలెక్టర్ వివరంగా తెలిపారు., దేశీ సభ్యులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతాంగానికి తెలియపర్చి సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని అన్నారు. ఈ కార్య్ర కమంలో డీఏవో బాబురావు, రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డేవీడ్ జయరాజు, ఏవోలు దీపక్, రాజేశ్వరి, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్‌లు పాల్గొన్నారు.





# గుండుబా తయారీ అడ్డాగా దుగినేపల్లి

## కుటుంబ పరిశ్రమగా వృద్ధి

## నిత్యం వందల లీటర్ల అక్రమ సరఫరా

## దొంగచాటుగా బెల్లం అమ్మకాల జోరు

## కేసులు పెట్టి బైండోవర్ చేసి సరి పెడుతున్న అధికారులు

*పినపాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండల పరిధిలో దుగినేపల్లి గ్రామం గుడుంబా తయారీకి అడ్డాగా మారడమే కాకుండా నిత్యం వందల లీటర్ల సరఫరా చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు తయారీదారులు. రెండు మండలాలు, రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతం కావడంతో దొంగచాటు మార్గంలో బెల్లం సరఫరా జరిగి సారా తయారీ ఒక ఆర్థిక వనరుగా మారి కుటుంబ పరిశ్రమగా తయారైంది. ఇదిలా ఉండగా నిత్యం వందల లీటర్లు వయా ఇ.బయ్యారం మీదుగా మణుగూరు సరఫరా కాకుండా మండల పరిధిలోని ఇప్పలగుంపు, తిర్లాపురం, మల్లారం, గడ్డిగూడెం, పోట్లపల్లి, అమరారం, కిష్టాపురం, పాండురంగాపురం, తదితర గ్రామాల్లో యథేచ్ఛగా పట్టపగలే గుడుంబా ప్యాకెట్‌ల సరఫరా జరుగుతుంది. బహిరంగ మార్కెట్‌లో బెల్లం విక్రయాలు నిత్యం జరుగుతున్నా వాటిపై దృష్టి పెట్టే అరికట్టే వారే లేకపోయారు. అధికారులు అప్పుడపుడు గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి బైండోవర్ కేసులు రాసినప్పటికీ పెద్దగా ఫలితం లేకపోగా రెచ్చిపోయి సారా తయారు చేసి గ్రామాల్లో అడ్డాగా ఏర్పాటు చేసుకుని సరఫరా చేస్తున్నారు. బెల్టుషాపుల్లో మద్యం రేట్లు ఎక్కువగా ఉండడంతో కాయకష్ట చేసుకునే రోజు కూలీలకు, సామాన్యులకు అంత ఖరునచ పెట్టి మద్యం కొనలేక గుడుంబాకు అలవాటు పడి తమ ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. యువత సైతం అవగాహన లేక చిన్నవయస్సులోనే గుడుంబా వ్యసనానికి అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకుని తల్లిదండ్రులను, కుటుంబాలను పట్టించుకోకుండా భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. సారా తయారీకి అనువుగా పక్కనే అడవి, నీటి వసతులు ఉన్న చోట ఎంచుకుని అక్రమంగా బెల్లం కొనుగోలు చేసి యథేచ్ఛగా సారా తయారు చేసి పల్లెల్లో పట్టపగలే పంపిణీ చేస్తూ కుటుంబాల్లో కలహాలకు కారణం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా నియంత్రణకు ఎన్ని చర్యలు తీసుకున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యమో, ఉదాసీనత కారణంగా గుడుంబా తయారీదారులు ప్రజల ఆరోగ్యం దెబ్బ తీస్తూ తాము మాత్రం లక్షలు సంపాదిస్తున్నారు. ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి గుడుంబా తయారీ స్థావరాలపై ఉక్కుపాదం మోపితే గాని ప్రజారోగ్యం, మరోపక్క కుటుంబ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా చూడగలిగిన వారు అవుతారని గుడుంబ బారిన పడి నలిగిపోతున్న కుటుంబీకులు కోరుతున్నారు. గుడుంబా తయారీపై మణుగూరు ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా తయారీ స్థావరాలపై దాడులు నిరంతరం కొనసాగిస్తున్నామని, కొంతమేర తగ్గించడం జరిగిందని అన్నారు. చర్యలు భాగంగా కేసులు నమోదు చేసి ఐదుగురు వ్యక్తులపై బుధవారం బైండోవర్ కేసులు నమోదు జరిగిందని, వారిలో బెల్లం సరఫరా చేసే వ్యక్తి ఉన్నాడని తెలిపారు. పూర్తిస్థాయిలో గుడుంబా తయారీ అమ్మకాలు అరికట్టడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# మైనర్ బాలికపై సీఐ లైంగిక దాడికి యత్నం..!

మొదటిపేజీ తరువాయి

నిందితుడు రవి కుమార్ గతంలో మామునూర్ పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేశాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బాధ్యత గల వృత్తిలో ఉండి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడటంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిని వెంటనే సస్పెండ్ చేస్తూ కోరుతున్నారు. కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మాయమైన పైపులపై విచారణ

## ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌సి కృపాకర్ రెడ్డి ఆదేశాలు

## విచారణ అధికారిగా ఎస్సీ నరేందర్‌రెడ్డి

## వార్త కథనాలకు స్పంధన

*సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఇంట్రా విలేజ్ పథకం కింద గ్రామాల్లో ప్రజలకు ( తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆనాడు నాణ్యమైన పీవిసి సుధాకర్ పైపులు 8, 10, 12,14 అంగులాల మందం కలిగిన 20 అడుగుల పొడవుగల పైపులు ఇబ్బడి ముబ్బడిగా తయారీ కంపెనీ నుండి ఇక్కడికి తరలించడం జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మిగిలిన పైపులు నిల్వ ఉంచిన ప్రాంతం పైపుల మాయమైన సంగతి గమనించి వార్త దినపత్రికలో ప్రచురితం చేసేంత వరకు సంబంధితశాఖ అధికారులెవరూ స్పందించకపోసరికి ఆ శాఖ తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించకుండా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో దొంగల పాలై మాయమయ్యాయని ఇట్టి విలువైన పైపుల మాయం వెనుక సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ప్రమేయం కొటొచ్చినట్లు కనిపిస్తుందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పైపుల పథకం జరిగిన దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా పైపుల నిల్వ, ఎన్ని పైపులు వాడారు ? ఎన్ని రికార్డు చేశారు. ఎన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించారు అనే విషయం దిక్కు దివానం లేకుండా పోయిందని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి.

### వేంసూరుకు 16 వేల పపులు :

వేంసూరు మండలంలో 35 గ్రామాల్లో ఈ పథకం కింద 101. 594 కిలో మీటర్లు వేయడానికి మంజూరైనాయి. ఇందులో 97 కిలోమీటర్ల చొప్పున కిలోమీటరకు 166 పైపులు లెక్కతో వేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ లెక్కన ఇంకా 4.5 కిలోమీటర్లకు మిగిలిన 742 పైపులు ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడు నిల్వ ఉన్న ప్రదేశంలో కేవలం 51 పైపులు మాత్రమే మిగిలి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన 691 పైపులు మాయమైనట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వ ఆస్తులు స్వాధీనం చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

### విచారణ అధికారిగా ఎస్ఇ నరేందర్‌రెడ్డి :

విలువైన ప్రభుత్వ ఆస్తులు ఆదృశ్యమైయ్యాయని వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో హైదరాబాదు గ్రామీణ నీటి పారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి స్పందించి ఎట్టకేలకు ఈ పైపుల మాయం పట్ల సమగ్ర విచారణ జరిపి నివేధిక అందించాలని విచారణ అధికారిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ నరేందర్‌రెడ్డిని నియమించినట్లు బుధవారం ప్రభాతవార్తకు చె ప్పారు. పై మండలానికి యలార్ట్ అయిన పైపులు ఎన్ని ఉపయోగించారు ? ఎన్ని మిగిలినవి ? ఎన్ని కిలోమీటర్ల మేర పైపులు రికార్డు అయ్యాయి ? తదితర వివరాలతో పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేధిక ఇవ్వాల్సిందిగా ఎస్ఈని ఆదేశించినట్లు కృపాకర్‌రెడ్డి తెలిపారు.

# ఇద్దరు మావోయిస్టు మిలిషియా సభ్యులు అరెస్టు

## -ఇద్దరి వ్యక్తుల నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరు, నగదు స్వాధీనం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో మిలేషియా సభ్యులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరును, రూ.11,500 నగదును పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దుమ్ముగూడెం సీఐ అశోక్ బాబు ఆదేశాలతో ఎస్సై వెంకటప్పయ్య, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఈ కాయ్ సిబ్బందితో దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామ శివారులో పెద్ద బండి రేవు గ్రామానికి వెళ్లే ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు బుధవారం చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు రెండు తెల్లటి సంచులు తీసుకొని పెద్ద బండిరేవు గ్రామంవైపు అనుమానస్పదంగా వెళ్తుండగా పోలీసులకు కనిపించారు. వారు ఇద్దరిని అపి వివరాలు సేకరించగా పొడియం కమ్లు(రాజ్‌కుమార్), మడకం సోంబారు గంపూరు గ్రామం గంగళూరు పోలీస్ స్టేషన్ పరిధి బీజాపూర్ జిల్లా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా సుమారు 50 మీటర్ల కార్‌డెక్స్ వైర్ గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. వారిద్దరు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ గంపూరు ఆర్పీసీలో మిలిషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, గంగుళురు ఏరియా సెక్రటరీ అయిన మొడియం దినేష్(డివిసీఎం) ఆదేశాలతో గంపూర్ ఆర్పీసీ మిలిషియా కామేండర్ మొడం వేదతో కలిసి పేలుడు పదార్థాల కొనుగోలు కొరకు దినేష్ ఇచ్చిన రూ.20వేల నగదును తీసుకొని సుమారు నెల రోజుల క్రితం కుక్కునూరు గ్రామం వచ్చినట్లు తెలిపారు. ఆ గ్రామ సమీపంలోనే మిర్చితోటలలో కూలి పనులు చేసుకుంటూ ఉండగా 22.10.2024 మంగళవారం రోజున మొడం వేద కార్‌డెక్స్ వైర్లను తీసుకువచ్చి వీరిద్దరికి వైర్లు ఇచ్చి మొడియం దినేష్‌కు ఇవ్వమని తెలిపాడని, అట్టి వైర్లను బుధవారం ఉదయం కుక్కు నూరు నుండి ఛత్తీస్‌ఘఢ్‌లో ఉన్న గంగుళురు ఏరియా కమిటీ సెక్రటరీ మొడియం దినేష్‌కు ఇవ్వడానికి వెళుతున్నట్లు వారు తెలిపారు. దీంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి కాం॑డెక్స్ వైర్లు, రూ.11,500 నగదు స్వాధీన పరుచుకొని వారిద్దరిని అదు పులోకి తీసుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎ స్సై గణేష్ మిలిషియా సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కష్టజీవుల అభిమాన నాయకుడు ఓంకార్

నల్లబెల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

కష్టజీవుల అభిమాన నాయకుడు ఎంసిపిఐయు వ్యవస్థాపకుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్ ఓంకార్ అని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుదవారం మాజీ ఎమ్మెల్యే ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమం సాంబయ్య అధ్యక్షతన జరగగా ఆ మహానుభావుడు చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నిలబడి దురల భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలను నిర్వహించి తెలంగాణ రైతాంగ సాయుద పోరాటంలో నిజాం సర్కారుకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు మద్దికాయల ఓంకార్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలన్నారు. నేటి సమాజానికి ఓంకార్ జీవిత చరిత్ర ఆదర్శనీయమని గుర్తు చేశారు. అనంతరం లెంకాలపల్లిలో సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి



మార్త నాగరాజు, రవి, రాకేష్, వీరస్వామి, మొగిళి, శ్రీనివాస్, రమేష్, ఆటో యూనియన్ సభ్యులు ఓంకార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వీర్గీయ మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో బుదవారం ఓంకార్ 16 వర్ధంతి బుదవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి మద్దికాయల ఓంకార్ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడన్నారు. ఓంకార్ జీవితకాలమంతా కష్టజీవుల పక్షాన నిలబడి దొరల భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించాడన్నారు. తెలంగాణ రైతాంగ సాయుద పోరాటంలో నిజాం సర్కార్‌కు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడని అన్నారు. గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించాడన్నారు. ఈ కార్యక్రమంలో గటికి మొగిళి, పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, నాయకులు మహ్మద్ హుస్సేన్, పేరబోయిన చేరాలు, ఐలోని, గీసపాక కొమురయ్య, మొగిళి, చందర్‌రావు, సుధాకర్, బాబురావు, రాజ్‌కుమార్, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బాణాసంచ దుకాణాలకు దరఖాస్తు ఆహ్వానం

నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచ దుకాణాలు పెట్టేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ జోనా తెలిపారు. ఆసక్తి గల వారు ఇంటి పన్ను రషీదు జిరాక్స్, నల్లపన్ను రశీదు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్, షాపు ట్రేడ్ లైసెన్స్ పాస్‌ఫోటోలు రెండు, నక్షా కాపీలు మూడు తీసుకొని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశం ఈ నెల 25 మధ్యాహ్నం 2గంటల వరకు ఉన్నట్లు తెలిపారు. దుకాణాలు నిర్వహించే వారు రేకుల షెడ్డు నిర్మిస్తేనే అనుమతిస్తామని తెలిపారు.

### స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ఆదివారం జరిగే స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి వ్యవస్థాపకులు ముదిరాజ్‌మహాసభ ఎన్‌ఆర్‌ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్ నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని శివాజీనగర్ గ్రామంలో బుదవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో జరిగే స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా భారత రాజ్యాంగ ఫలాలను అందుకొని ఎదిగి సమాజానికి తిరిగి చెల్లించే వారే స్వేరోలని అలాంటి స్వేరోస్ జాతీయ ప్రతి ఒక్క విద్యావంతుడు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఏ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, పొగాకు బాలకృష్ణ, కక్కెర్ల ప్రమోద్, మాడగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పైప్‌లైన్ల లీకేజిపై సిబ్బంది అప్రత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



గేటువాలు పైప్‌లైన్ల లీకేజిపై సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సురేందర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజుల పాటు మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు కొనసాగే శిక్షణ కార్యక్రమం బుదవారం ప్రారంభమైంది. తొలిరోజు నీటి ట్యాప్‌లు పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తులు నిర్వాహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన సాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైన లీకేజీలు జరిగిన వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వారికి సంబంధిత మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ డివిజన్ మిషన్ భగీరథ డిఇఇ దేవేందర్‌రెడ్డి, చెన్నారావుపేట ఏఈ రణదీర్, గ్రిడ్ అసిస్టెంట్ ఎగ్జిగ్యూటీవ్ ఇంజనీర్ వంశీ, ఎంపివో శ్రీధర్‌రాజు, సూపరిండెంట్ అయశపర్వీన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విగ్రహాల ఏర్పాటు


చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఓ వ్యక్తి విగ్రహాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం నెలకొంది. గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ తల్లిదండ్రులు కుసుమ మల్లికాంబ– రాములు గతంలోనే మరణించారు. వారి జ్ఞాపకార్థం గ్రామంలో గుర్తుండేలా చేయాలని ముందుకు వచ్చారు. ఈ మేరకు కుసుమ నరేందర్ కళ్యాణి దంపతులు స్మశానవాటికలో శివుడు, కాటికాపరి విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. ముందుగా సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ స్మశానవాటిక వద్దకు చేరుకున్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్మశానవాటికలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, జున్నుతుల రమేష్, కందకట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాలను ముగించుకొని గార్లకు బయలు దేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకన్న

గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలను వైభవంగా ముగించుకొని శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకన్న బుధవారం సాయంత్రం గార్లకు బయలుదేరారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన వేట వెంకటేశ్వర స్వామికి తిరుమల తిరుపతిలో ఏడుకొండల వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం మర్రిగూడెంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి వారం రోజుల పాటు ఘనంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల16వ తేది నుండి 22వ తేదివరకు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగాయి. కళ్యాణం, తెప్పోత్సవం ఘట్టాలు బ్రహ్మోత్సవాలలో ప్రధానమైనవి భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చి దర్శించుకొని తిలకించి మొక్కులు చెల్లించుకొని ఆనందోత్సవాలతో తిరిగి బయలు దేరారు. కళ్యాణం, హనుమంత వాహన సేవ, గరుడవాహన సేవ, హంసవాహన సేవ, పార్వేట అశ్వవాహన సేవ, దోపోత్సవం, కోనేటిలో శ్రీసుదర్శన చక్రస్నానం, శ్రీపుష్పయాగం, పన్నేండు సేవలు ఘనంగా ముగించుకున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో సన్నాయి మేళతాలాలు, అర్చకుల వేదమంత్రోత్సరణాలు, గోవిందా గోవిందా.... గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా... అంటు భక్తుల నామస్మరణాలతో మర్రిగూడెం ఆలయం నుండి భక్తిగా సాగనంపారు. గార్ల మండల కేంద్రంలోని పురవీధులలో స్వాగతిస్తు ప్రతి ఇంటి నుండి స్వామి వారికి ప్రత్యేక హరతులు, కానుకలు సమర్పించగా స్థానిక ఆలయానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, టిటిడి ఆలయప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పర్చూరి కుటుంబరావు, జాటోత్ వీరన్న, అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, భక్తులు, పర్చూరి కనకలక్ష్మీ, మాళోత్ మాణిక్యమ్మ, కోటపాపారావు, కర్లపాటి వెంకటేశ్వర్లు, కోటశ్రీనివాస్, తదితరులురున్నారు.

### గేటువాలుపై మూత ఏర్పాటు

దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో తెరిచి ఉన్నటువంటి గేటువాలుపై గ్రామపంచాయతీ మూత ఏర్పాటు చేశారు. గేటువాలు గుంతలో కారు తప్పిన ప్రమాదం అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో వచ్చిన కథనం తెలిసిందే.దీంతో గ్రామ పంచాయతి కార్యదర్శి తిప్పని చేరాలు వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని పోచమ్మ టెంపుల్ సమీపంలో ఉన్నటువంటి గేటువాలుపై మూత ఏర్పాటు చేసి ప్రమాదకరంగా ఉందంటూ గుర్తు సైతం ఉంచారు. కాగా ప్రమాదకరంగా ఉన్న గేటువాలు నివారణ చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతులుగా ఉండాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారిని డా.సరోజ అన్నారు. ఈ మేరకు మండలంలోని ముగ్ధంపురం గ్రామంలోబుదవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. అలాగే గ్రామంలో డెంగ్యూ వ్యాది నివారణ కోసం దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ఇంకా పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టలేదన్నారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమాత్రం అనారోగ్యానికి గురైన ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్‌యూనిట్ మలేరియా అధికారి నంద, సూపర్‌వైజర్ రామ్మేల్, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 23, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో చెకుముకి సైన్స్ సంబురాలు - 2024 టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను మహాదేవపూర్ సబ్ ఇన్స్పెక్టరన పవన్ కుమార్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, తెలంగాణ బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బి. ప్రభాకర్ రెడ్డిలు బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సబ్ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ...ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను తొలగిస్తూ విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ డెవలప్ చేయుటకు ఇలాంటి టెస్టులు ఎంఓ ఉపయోగపడతాయని చెప్పడం జరిగింది. కాంప్లెక్స్ హెడ్మాస్టరన రాజిరెడ్డి మాట్లాడుతూ...జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎన్నో శాస్త్రీయ అవగాహన పెంపొందించడానికి ఇలాంటి పరీక్షలు ఉపయోగకరమని చెప్పడం జరిగింది. జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ...సమాజంలో ప్రజలలో శాస్త్రీయ



ధృక్పథం పెంపొందించే మూఢ నమ్మకాలు వాటికవే అంతమవుతాయని చెప్పడం జరిగింది. జిల్లా చెకుముకి కన్వీనర్ బోట్ల సాంబయ్య మాట్లాడుతూ...సమాజంలో ఎక్కడైనా మూఢనమ్మకాలు పెచ్చరిల్లితే అక్కడి ప్రజలకు అవగాహన కల్పించడానికి మాజన విజ్ఞాన వేదిక ఎప్పుడైనా సిద్ధంగా ఉంటుందని చెప్పడం జరిగింది. మడక మధు మాట్లాడుతూ.. మహాదేవపూర్‌లో ఉన్న ప్రజలలో మూడ నమ్మకాలను తొలగించడానికి జనవిజ్ఞాన వేదిక కృషి చేయాలని దానికి మా అందరి సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది. తెలంగాణా బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ జిల్లా అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చేయడంతో పాటు సామజకి రుగ్మతల్ని పారదోలడంలో ఇలాంటి ప్రోగ్రామ్ ఎంతగానో ఉపయోగ పడతాయని చెప్పారు. చెకుముకి-2024 సైన్స్ సంబురాలు ఎంతో విజయవంతంగా పాఠశాల స్థాయిలో 7.11.2024, మండల స్థాయి పరీక్షలు 21.10.24, జిల్లా స్థాయిలో 28.10.2024 జరుగుతాయని వీటికి పండుగ వాతావరణంలో చేయడానికి అందరూ కృషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ మహాదేవపూర్ ప్రధానోపాధ్యా యురాలు కళ్యాణి, ఎంపీపీఎస్‌సీకాలనీ ప్రధానోపా ధ్యాయులు తిరుపతి రెడ్డి, నవీన, లచ్చయ్య, వీరేశం, సమ్మయ్య, పూర్ణిమ, సహేద బేగం, అనిల్, లీలారాణి, దీపిక తదితరులు పాల్గన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా గడ్డం స్వరూప

కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా కాటారం మండలం శంకరంపల్లి గ్రామానికి చెందిన గడ్డం స్వరూప నియమితులయ్యారు. కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావుకి, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డికి, రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టికి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్‌కి,ఉత్తర తెలంగాణ మహిళా విభాగం కన్వీనర్ వైద్యుల రజిత రెడ్డికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కుంట్ల ఉప్పలయ్యకి గడ్డం స్వరూప హృదయపూర్వక ధన్యవాదాలు తెలయజేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఉద్యమ కళాకారులు వారి నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై తమవంతుగా ఎన్నో కళా ప్రదర్శనలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడడానికి అహర్నిశలు శ్రమించి ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారందరినీ ఆదుకోవాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డిని అలాగే మన మంథని అభివృద్ధి ప్రదాత ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని కోరుతున్నట్లు ప్రకటించారు.

## డిజిటల్ లావాదేవీలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**-మహాముత్తారం టీజీబి మేనేజర్ సంతోష్**

**-గొల్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు**

మహాముత్తారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం గొల్లపల్లిలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక-అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ..డిజిటల్ లావాదేవీలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియపరిచారు. పీఎంజేజేబివై, ఎస్‌బిఐ జనరల్ ప్రతి ఒక్క ఖాతాదారుడు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయి, సురేందర్ బ్యాంకు సిబ్బంది రాజు, రమాకాంత్ కళాబృందం వెంకటేష్, కిరణ్ విఓఏ సత్యం,శ్రీమాన్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

గణపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పల్లె అశోక్ అనే గీత కార్మికుడు మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యారు. రోజువారి గీత వృత్తిలో భాగంగా అశోక్ మంగళవారం సాయంత్రం నగరంపల్లి శివారు లంబడి తండా సమీపంలోని తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మధ్యలోకి వెళ్లాక మోక జారిపోవడంతో కింద పడిపోయాడు దీంతో వెంటనే సహచర గీత కార్మికులు అతన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. తాడిచెట్టుపై నుండి పడిన అశోక్ నడుము తలకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదవశాత్తు గాయపడిన గీత కార్మికుడు అశోక్ ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందజేయాలని గౌడ సంఘం కార్మికులు కోరారు.

## యువత అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లోని కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ నందు 172 సీట్లు భర్తీ చేయుటకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో 24వ తేది గురువారం ఉదయం 11 గంటలకు అడ్మిషన్ల భర్తిపై నిర్వహించనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లుపై ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా అవకాశాలున్న కోర్సులను ప్రభుత్వం ఆధ్యయనం చేసి ఈ సంవత్సరం నూతనంగా 6 కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హతలున్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ నెల 30వ తేది వరకు దరఖాస్తు చేయుటకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను భూపాలపల్లిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్ల అర్హత కలిగిన యువతీ, యువకులకు ఈ కోర్సులు అభ్యసించడంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కోర్సులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఐటిఐ ప్రిన్సిపల్ జామ్లా నాయక్, డిఆర్డిఓ అవినాష్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



కాటారం మండలం గారేపల్లి గ్రామంలో మాదారపు రమేష్, సింగనబోయిన సుందర్‌లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతుల ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వూర వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు పంతకాని సదువలి, గాలి సదువలి, ఎస్టీ సెల్ డివిజన్ నాయకులు తైనేని సతీష్, జక్కు శ్రవణ్, నరివేద్ది శ్రీనివాస్, గుండ్లపల్లి అశోక్, గంట సమ్మయ్య, జిమ్ముడా సమ్మయ్య ఉప్పు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విలువలు పెంచుకోవాలి

**డిసిఇబి సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్**

కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లాలో జరుగుతున్న ఎస్ఎ-1 పరీక్షల తీరును కాటారం మండలంలో పరిశీలించి విద్యార్థులు ఉన్నత విలువలు పెంచుకోవాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శి ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. కాటారం మండలంలోని దేవరాంపల్లి హై స్కూల్ ప్రాథమిక పాఠశాల హైస్కూల్ ధన్వాడ ఆదర్శ విద్యాలయంలో ఎస్ఎ-1 పరీక్షల తీరును పరిశీలించి చంద్రశేఖర్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత విలువలు పెంచుకోవాలని తల్లిదండ్రుల యొక్క పేరు ప్రతిష్టలను పెంపొందించాలని పరీక్షలు అంటే ఒక ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తీర్ణత శాతము పెంచుకునే విధంగా చదవాలని ఆయన విద్యార్థులను కోరారు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా పరీక్షల నిర్వహణ ఉండాలని నవంబర్ 2న జవాబు పత్రములను మూల్యాంకనం చేయాలని నవంబర్ ఐదున విద్యార్థుల యొక్క మార్కులను ఆన్లైన్లో అప్లోడ్ చేయలని నవంబర్ 16న తల్లిదండ్రుల టీచర్ల సమావేశము ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ప్రగతిని చర్చించి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి డిసిఇబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య ఆదర్శ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కార్తీక్ రావు ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ గద్దల సుదర్శన్ దేవరాంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ధన్వాడ ఉపాధ్యాయులు గడ్డం లక్ష్మయ్య ఉన్నారు.



## గవర్నర్‌ను కలిసిన కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*



కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా బుధవారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో కలిసారు. ఈసందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు కాకతీయ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి శాలువాకప్పి బోకేను అందచేశారు.

## కేయూ వీసీకి అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*



కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డికి యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారి ప్రిన్సిపల్ డా.మధుశ్రీ ఇతర అధ్యాపకులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియచేశారు. వీసికి మహిళా కళాశాల సమస్యల గురించి ప్రిన్సిపాల్ డా.మధుశ్రీ వివరించగా వీసీ ప్రతాప్‌రెడ్డి స్పందిస్తూ నేను కళాశాలను సందర్శించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐసెట్ నిధులపై విచారణ జరిపించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*



కేయూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఐసెట్ నిధులపై విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ఐసెట్ 2024-25సంవత్సరానికి సంబంధించిన నిధులపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, చట్ల సతీష్‌సాయి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, సంపత్, వెంకట్, మహేష్, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ములుక నూర్‌లో పత్తి కొనుగోలు ప్రారంభం

*భీమదేవరపల్లి రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*



ములకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కాటన్ జిన్నింగ్ మిల్లు ఆవరణలో పత్తి కొనుగోలును సంఘం జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి తేమ శాతము 8% నుండి 12% వరకు, వరంగల్ మార్కెట్ ధరకు లోబడి, నగదు క్రింద మరియు సభ్యులకు అప్పుల క్రింద ఖరీదు చేయబడునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం మరియు సంఘ కార్యవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్

*సంగెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

గ్రామాల్లో పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత కిసాన్ వరంగల్ సమాఖ్య అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్ అన్నారు. సంగెం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఏఐకేఎఫ్ సంగెం మండల అధ్యక్షుడు గోనె రామచందర్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అథితులుగా పాల్గొన్న ఎండి.ఇస్మాయిల్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చే పత్తి, కొనుగోలు చేసే దళారులు రైతుల ఇంటి వద్దకే వచ్చి క్వింటాల్‌కు 6వేల రూపాయల చొప్పున చెల్లిస్తున్నారని,






ఎలక్ట్రిక్ కాంటాలతో మోసం చేస్తూ క్వింటాకు కిలో నుండి రెండు కిలోల చొప్పున అదనంగా వచ్చేటట్లు ముందే ఎలక్ట్రిక్ కాంటాల్లో సెట్ చేసి పెట్టుకుంటారని ఇది రైతులకు అర్థం కాక మోసపోతున్నారని తెలిపారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన దళారులు నేరుగా అదే పత్తిని మార్కెట్ యార్డుకు తరలించి కమీషన్ ఏజెంట్లతో వీరు కుమ్మక్కయి క్వింటాకు రూ.7వేలకు పైగా ధరతో విక్రయిస్తున్నారని అదే రైతు నేరుగా మార్కెట్ యార్డు వద్దకు తీసుకుపోతే అడ్తిదారులు పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని గుడ్డిపత్తి అంటూ అనేక రకాలుగా వంకలు పెడుతూ నూటికి రెండు శాతం మాత్రమే తీసుకోవాల్సిన కమీషన్ అడ్తిదారులు ఆరు రూపాయల నుండి ఏడు రూపాయలకు తీసుకుంటున్నారని రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. దీంతో ఈ బాదలు తట్టుకోలేక అడ్తిదారులే స్వయాన నియమించుకున్న గ్రామాల్లోకి వచ్చే దళారులకే అమ్ముకుంటున్నారని రైతుల బ్రతుకులు రెంటికి చెడ్డ రేవడిలా మారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల జీవితాలతో చలగాటం ఆడుతూ వారి పొట్టను కొడుతూ ఏసీ రూముల్లో కూర్చొని కోట్లు సంపాదిస్తున్న అడ్తిదారులను వారు నియమించుకున్న గ్రామాల్లోకి వచ్చే దళారీలను వీరిపై సంబంధిత అధికారులు చట్టరిత్య చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. వీరిపై తగిన చర్యలు తీసుకోక పోతే ఏఐకేఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో ఎనుమాముల మార్కెట్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారులు ఈ దోపిడిని అరికట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఆదాయం పెంచే విధంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె రామచంద్ర, ఇటికాల రాములు, ఎస్.రాజేందర్, జక్క అశోక్, పాపయ్య, కొమురయ్య, ఐలయ్య, బీ.మల్లయ్య, జక్క మల్లయ్య, ఆర్.శ్రీనివాస్, తదితర ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




## కేసముద్రంలో ఎరువుల దుకాణాల తనిఖీ

*కేసముద్రం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వెంకన్న బుధవారం తనిఖీ చేసారు. పిఎసిఎస్‌కు చెందిన ధనసరి, కేసముద్రం పాయింట్స్‌ను, ఉప్పరపల్లి గోదాముతో పాటు వివిధ దుకాణాల్లో ఎరువుల స్టాకును ఆయన పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు చేసారు. రైతులకు ఆధార్ కార్డు ద్వారానే ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులు విక్రయించాలని, ప్రతి డీలరు అన్ని రకాల కంపెనీల ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని, స్టాకు రిజిష్టర్‌తో పాటు అన్ని రకాల రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. డీలర్లు కొత్తగా గోదాములు తీసుకుంటే అన్ని రకాల లైసెన్సులు నమోదు చేసుకోవాలన్నారు. ఎరువుల నిల్వల వివరాలు ప్రతిరోజు తమ కార్యాలయానికి అందజేయాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*గంగారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని పందెం గ్రామానికి చెందిన బచ్చల భిక్షంకు మంజూరైన సింఎఆర్‌ఎప్ ఆర్థికసహాయం చెక్కును బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో పంపిణి చేసారు. మంత్రి సీతక్క చొరవతో భిక్షంకు సిఎంఆర్‌ఎఫ్ నుండి రూ. 52500లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, రాదారపు జగ్గారావు, రాదారపు కొమురయ్య, జోగ రాహుల్, కొండూరి ప్రకాష్, బచ్చల రాజేష్, ఆర్ కొమురయ్య పాల్గొన్నారు.

## కెనాల్ కాల్వ ద్వారా మా గ్రామానికి సమస్య లేదు

*పర్వతగిరి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ప్రజావాణిలో ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు సైట్ విజిటింగ్ వచ్చిన డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి గ్రమస్తుల సంతకాల సేకరణతో కెనాల్ కాలువతో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గ్రామంలోని పైప్ లైన్ వేసి ఉందని డిఎల్‌పివోకి గ్రామస్తులు వివరించారు. విచారణ జరుగుతుంది. ఇరిగేషన్ అధికారులకు, జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టర్‌కి నివేదికలు సమర్పిస్తామని డీఎల్‌పివో తెలిపారు.



# ట్రిపుల్‌ఆర్ 3జి నోటిఫికేషన్ సమావేశాన్ని బహిష్కరించిన భూ నిర్వాసిత రైతులు

**దక్షిణ భాగంలో చేపట్టినట్లుగా 40 కిలో మీటర్లకు ఉత్తర భాగంలో అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్**





**చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

ట్రిపుల్‌ఆర్ నిర్మాణంలో దక్షిణ భాగంలో చేపట్టినట్లుగా ఉత్తర భాగంలో సైతం అలైన్‌మెంట్‌ను 40 కిలో మీటర్ల మేర మార్చి భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న రైతులు భారీ ఎత్తున బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ట్రిపుల్ ఆర్ 3జి నోటిఫికేషన్‌లో నిర్వాసితుల సమావేశం నిర్వహించగా రైతులు సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో ఉత్తరం వైపు ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 28 కిలో మీటర్లకు పరిమితం చేశారన్నారు. దీంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ మూడు ముక్కలుగా చీలిపోతుందన్నారు. మున్సిపాలిటీలోని భూములు బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ.3 నుంచి 5 కోట్ల వరకు హెచ్‌ఎండిఎ వెంచర్‌లో ప్లాట్లు సుమారు రూ.20 వేలకు ధర పలుకుతుందన్నారు. కానీ ప్రభుత్వం పరిహారం కింద ఎకరానికి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఇవ్వడం సరికాదన్నారు. దక్షిణ భాగంలో చేపట్టే విధంగా ఉత్తర భాగంలో సైతం ఔటర్ నుంచి 40 కిలో మీటర్లకు అలైన్‌మెంట్ మార్చాలన్నారు. లేని పక్షంలో బహిరంగ మార్కెట్ భూ ధరలపై పరిహారం అందించాలన్నారు. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీఓలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, సిపిఎం రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, సందగళ్ల మల్లేశం, రాములు, జాల జంగయ్య, శ్రీశైలం, బోరెం ప్రకాష్‌రెడ్డిలతో పాటు వందల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- సుబేదారి:



కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు నిర్వాహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేయిన్ క్యాలిపర్ యంత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డీఆర్డీవో నాగపద్మజ, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిడివో బాబు, సివిల్ సప్లై డీటీలు నాగేంద్రప్రసాద్, రమేష్, ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**: తహశీల్దార్ హరిక్రిష్ణ**

**చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త** రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలని తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎడి వెంకటేశ్వర్‌రావులు అన్నారు. మండలంలోని దండుమల్కాపురం, అల్లాపురం, ఎనగంటితండా, చిన్నకొండూరు గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎఓ ముత్యాల నాగరాజు, మాజీ సర్పంచులు పబ్బు రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరావు, అత్తపురం భూపాల్‌రెడ్డి, దేప శ్యామ్ సుందర్ ముదిరాజ్, ఎపిఎం ఈ.హరినాయక్, సిసిఎస్‌లు వి.సత్యం, వెంకటేశ్వర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, భూగర్భ జలశాఖ పర్యటన

బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :



కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ, శుభోత్ యాదవ్, కేంద్ర భూగర్భ జలబోర్డు (దక్షిణప్రాంత) రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్ గ్రామాలలో 2019-20సంవత్సరంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నుంచి సుమారు 2.50కోట్లతో ఆరు చెక్‌డ్యాంలు, ఒక భూగర్భ చెక్‌డ్యాం, 8ఫీజో మీటర్ బోరుబావులు, 18బోర్‌వెల్ రీఛార్జ్ బావులు వేయడం జరిగింది. ఈ పనులను వారు సందర్శించి పరిశీలించారు. మూడు గ్రామాలలో చేయడం వలన భూగర్భ జలాల మట్టం పెరిగిందని, ఈ గ్రామాల్లో పంటలు పండించే సాగు విస్తీర్ణం పెరిగిందని గ్రామాల రైతులు అధికారులకు తెలియచేశారు. ఇలాంటి ప్రాజెక్టులు జనగామ జిల్లాకు మరికొన్ని మంజూరు కావాలన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి ఎన్.వసంత, కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఐఎస్ శుభోత్ యాదవ్‌ను కోరారు. దీనికి గాను వారు స్పందించి తప్పకుండా పరిశీలించి మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్ టాప్ రీఛార్జ్ పిట్స్‌లకు ప్రణాళికలు జిల్లా డీఆర్‌డీఓ ఎన్.వసంత, క్లస్టర్ టిపి శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్లికార్జున్, ఏపీఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మండల టీఏలు గ్రామస్తులు, మాజీ సర్పంచ్ బంధారపు సుశీల, అంజిరెడ్డి, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

# చిన్నతరహా పరిశ్రమల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

**: టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**బీబీనగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త** చిన్నతరహా పరిశ్రమల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం రాయరావుపేట గ్రామంలో చిన్న తరహా పరిశ్రమల ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన అధ్యక్షునిగా పి.బాల నర్సింహగౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా టి.నాగవారి, జాయింట్ సెక్రటరీగా గోవింద్ తివారీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.జ్యోతి మహేందర్‌రెడ్డి, సభ్యులుగా సిహెచ్.నర్సింహారెడ్డి, మధుసూధనాచారి, ప్రభాకర్, వేణుగోపాలచారి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాము, అతిరామ్నాయక్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, గ్రామం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఐఎఫ్ అధ్యక్షులు కొండవీటి సుదీర్‌రెడ్డి, టిఐఎఫ్ ప్రధాన కార్యదర్శి మురిపాల గోపాలరావు, బిజిఆర్‌ఎం రఫిక్, టిజిబిజెడ్‌ం సంతోష్, ఐలా కమిషనర్ నాగరాజు, మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి యర్కల విజయలక్ష్మి పాండు రంగంగౌడ్, మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్ పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నూతన నియామకులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ ఎడిఈగా సింధూర్ శర్మ ఎడిఈ టెక్నికల్‌గా నూతనంగా నియామకం అయిన హరీష్ ఏఈ టౌన్ వన్ సతీష్ ఎఈ రాయికల్ నవీన్ నూతనంగా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# యాక్టివిటీస్ కేసులపై విద్యార్థులకు అవగాహన




**నిడమనూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రోజువారిగా జరిగే యాక్టివిటీస్ కేసులపై విద్యార్థులకు ఎస్ఐ గోపాల్‌రావు అవగాహన కల్పించారు. బుధవారం నిడమనూరు పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో రోజువారిగా జరిగే యాక్టివిటీస్ కేసులు ఎలా నమోదు చేస్తారు, శిక్షలు ఎలా పడతాయి, నేరాలు జరగకుండా ఎలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే దానిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్, పీడీ లచ్చయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చండూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

చండూరు,23అక్టోబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలోగల పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా బుధవారం స్టేషన్‌లోని విభాగాలను ,విధులను పోలీసులు నిర్వర్తించే డ్యూటీపై అవగాహన సదస్సును ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.చండూరు సిఐ వెంకటయ్య ,ఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గాంధీజీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పోలీసులు నిర్వర్తించే డ్యూటీపై అవగాహన సదస్సును నిర్వహించి వివ రించారు.ఈ కార్యక్రమంలో సిఐ ఎ.వెంకటయ్య,ఎస్ఐ ఎన్.వెంకన్న, పోలీస్ సిబ్బంది, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడిసెల బాలుడికి రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్టలు

**వాలీబాల్ క్రీడలో అతుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి**

**జిల్లా స్థాయి క్రీడల్లో 26 జట్లతో తలపడెన విద్యార్థి**

**ఈనెల 27న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు హాజరు కానున్న విద్యార్థి**

**ములుగు జిల్లాలోనే విద్యార్థికి ప్రసంశలు**

**హైస్కూల్ హెడ్ మాస్టర్, వార్డెన్ బాలుడిని అభినందించెను**





**తాడ్వాయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మారు మూలలోని కొడిసెల ఆశ్రమ హైస్కూల్లో పదవతరగతి చదువుతున్న మిద్దె బోయిన సంజయ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్టలు పొందుతున్నాడు. గత నెలలో హన్మకొండలో జరిగిన అండర్ -17 విభాగంలో జరిగిన పోటీలలో 26 టీమ్‌లతో తలపడ్డాడు. వాలీ బాల్ క్రీడలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలోకి ఎంపికైయ్యాడు. బాలికలు, బాలుర జట్లను నమోదు చేసుకున్నారు. ఈనెల 26న జరిగే గోదావరిఖని క్రీడలలో పాల్గొంటాడని హెడ్ మాస్టర్, వార్డెన్‌లు తెలిపారు. అతి చిన్న వయస్సులోనే సంజయ్ కుమార్ వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చిపెడుతున్నాడని అన్నారు. వాలీ బాల్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడం ఎంతో గొప్పగా ఉందన్నారు. ఐటిడిఏ ద్వారా తాడ్వాయి మండలం, కొడిసెల గ్రామంలో నడుస్తున్న ఆశ్రమ స్కూల్‌లో చదువుతున్న నిరుపేద విద్యార్థి వాలీ బాల్ క్రీడల్లో రాణించడం ఎంతో గొప్ప విషయం. పదవతరగతిలోనే ఈ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాష్ట్ర స్థాయికి వెళ్లిపోవడం పాఠశాలకు ఎంతో గర్వంగా ఉందన్నారు. హెడ్ మాస్టర్ తోలెం దేవదాస్, డిప్యూటీ వార్డెన్ చందా కోటేశ్వరరావు విద్యార్థిని శాలువాతో సన్మానించారు. అంతే కాకుండా పాఠశాలలోని మిగతా ఉపాధ్యాయులు ఆలెం జగపతిరావు, అజ్మీర రవీంధర్, దేవుల భాస్కర్, మొగుళ్లపల్లి, చొక్కారావు , లక్ష్మయ్య, తీగల కృష్ణ, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు, అలెం అశోక్, కంతెం శేషగిరి, సోలెం సాంబయ్య, జిగట భాస్కర్‌లు విద్యార్థిని మెమోంటోలతో సన్మానించి అభినందించారు.

# ముత్యాలమ్మ రోడ్డుకు మోక్షం కలిగేదెప్పుడో





**గ్రామ దేవతల వద్దకు వెళ్లాలంటే అధ్వానంగా ఉన్న రోడ్డు**

**కార్యదర్శి రోడ్డును చదును చేయించాలి**

**కల్వర్టు నుండి ముత్యాలమ్మ రోడ్డుడు సీసీ నిర్మిస్తే బాగుంటుంది**

**అన్ని వర్గాల ప్రజల ఆలోచన విధానాలను ఎంపిడివో దృష్టికి**

**తాడ్వాయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** గ్రామంలో ఏ పండుగ వచ్చినా మొదటిగా బోనాల పండుగ వస్తుంది. ముత్యాలమ్మ, మహాలక్ష్మీ దేవతల వద్దకు వెళ్లాలంటే ఆ రోడ్డుపై పిచ్చి మొక్కలు మొలచి అధ్వానంగా మారింది. బోనాల పండుగ రోజున మహిళలంతా బోనాలతో వెళ్లి మొక్కులు సమర్పించుకుంటారు. కానీ ఆ రోడ్డను మరమ్మతులు చేసి బాగు చేద్దామనే ఆలోచన లేక పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. లక్షలాది రూపాయలు పెట్టి రోడ్లు నిర్మిస్తున్నారు. మండలంలోని కాటాపురంలో ముత్యాలమ్మ వద్దకు వెళ్లేందుకు దారి వుంది. బురదనీరు ఇరువైపులా పోతుంటాయి. పిచ్చి మొక్కలు మొలచి వున్నాయి. ఈ రోడ్డును బాగు చేసేందుకు దృష్టి పెట్టకపోవడం వింతగా ఉంది. ఎప్పటికైనా ప్రభుత్వం రోడ్లు మంజూరు చేస్తే మా వీధికి వేయండి, మా ఊరుకు వేయండి అని అంటుంటారు. కానీ ముత్యాలమ్మ వీధికి సీసీ రోడ్డు నిర్మించాలని ఎవరూ అనక పోవడం ఏ మాత్రం బాగోలేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకొని ఈ రోడ్డును బాగు చేస్తే బాగుంటుంది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామంలోని పలు వర్గాల ప్రజలు, యువత, మహిళలు కోరుతున్నారు. అదే విధంగా మహాలక్ష్మీ దేవతను దర్శనం చేసుకోవాలంటే వర్షం కురిస్తే బురదమయంగా మారుతుంది. మహిళలు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిందే. ఈ రెండు రోడ్లను బాగు చేస్తే ఒక సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా ప్రకటించాలి

**-రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వానకాలం యాసంగి సంబంధించిన రూ.15వేలు వెంటనే రైతుల అకౌంట్లో తక్షణమే జమ చెయ్యాలని, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని హింగే భాస్కర్ అన్నారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 9 నెలలు పూర్తి అయినా నేటికీ రైతుకి ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో వేయకపోవడం బాధకరమని, సాగు పెట్టుబడి కోసం రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతు ఖాతాలలో రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతిగా నిలబడి ప్రజాపాలన అని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, మండల కార్యదర్శి కోడాడి మాధవరావు, రైతులు కాంపెల్లి అశోక్, ఇతర గ్రామల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.



# టపాసుల దుకాణాలకు అనుమతులు తీసుకోవాలి

**-సీఐ పులి రమేష్**



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై జి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దుకాణదారులు దీపావళి పర్వదినాన టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నట్లైతే బ్యాంకులో చాలన్ కట్టి సమీప పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ అధికారి ధృవీకరణ పత్రంతో పాటు గ్రామాలలో పంచాయతీ అధికారి అనుమతి పత్రం పొందాలని అన్నారు. అలాగే దుకాణం దగ్గర నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు లాంటి అత్యవసరంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఏటూరునాగారం వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఏటూరునాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మానసపల్లికి చెందిన జగంజంపుల రాజేందర్ ఇటీవలే మృతి చెందగా, బుధవారం నిర్వహించిన అతని దశ దిన కార్యక్రమానికి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు పాల్గొని రాజేందర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో రూ. 12 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్,గంపల శివ, మహ్మద్ మున్నా, గండేపల్లి సతీష్, వెంకట్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం

**వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త:**



ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండలం కేంద్రంలోని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 300 కుటుంబాలకు నిత్యవసర సరుకులు కాఫేడ్ సంస్థ నుండి పంపిణీ చేయడం జరిగింది. కూరగాయలు, దుప్పట్లు, టవల్స్, బియ్యం, నూనె, సరుకులు కాఫేడ్ సంస్థ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతి, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దురాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ.. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే పనులను అభినందించారు. కాఫేడ్ సంస్థ మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో సఖి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయం అని తెలిపారు. ములుగు జిల్లా సఖి విభాగం కల్పన మాట్లాడుతూ.. సఖి గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు ఏ సమస్యవున్న వారిని సంప్రదించాల్సి నదిగా తెలిపారు. బాలల పరిరక్షణ విభాగం నుంచి ఎల్సిపీఓ సంజీవ్ మాట్లాడుతూ.. మహిళలకు అనేక చట్టాలున్నా గ్రామంలో ముఖ్యంగా ఏజెన్సీలో బాల్య వివాహాలు జరగకుండా ఉండాలని,అలాగే కుటుంబంలో ఆడపిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దురాజు వారి యొక్క సిబ్బందిని అభినందించారు. వారు ఈ సంస్థకు చేస్తున్న సేవలకై వారిని సిఐ కుమార్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ గొంది కామేష్, గొంది హనుమంత్, యూనిమేటర్స్ ప్రశాంత్, నరేష్, ప్రసాద్, భాస్కర్; స్వరూప, పద్మ, ఉష, ఇందిరా, రమాదేవి, సుజల, మండల కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, చిడం శివ, కల్పన, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి,23అక్టోబర్,ప్రభాతవార్త:**ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు విజయమూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలో నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,శ్రీనివాస్ మాదిగ,నాగార్జున మాదిగ,ఆరెకంటి యాదయ్య, విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,అక్టోబర్23,ప్రభాతవార్త:*

ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ టీ-ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోని షెడ్యుల్ ట్రైబ్(ఎస్టి)12మందికి రూ.41,26,216/-, షెడ్యుల్ క్యాస్ట్(ఎస్సి) ముగ్గురికి రూ.8,47,615/-, మొత్తం 49లక్షల 73వేల, 831రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబందనల ప్రకారం 15మంది ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు సబ్సిడి



రుణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర,రాష్ట్ర పథకాలు పిఎం విశ్వకర్మ, టీప్రైడ్ తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్‌మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జిఎం సత్యనారాయణ, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, కాలుష్యనియంత్రణ మండలి ఈఈ సునిత, టిపిఓ సాయిరాం, ఎస్టి,ఎస్సి సంక్షేమ శాఖల అధికారులు, ఆర్టివో సాయిచరణ్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షా ఫలితాల్లో జిల్లాను మొదటిస్థానంలో నిలుపాలి

**- వెనుకంజలో ఉన్న**

**విద్యార్థులపై దృష్టిసారించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు వచ్చేలా అలాగే జాతీయసాధన సర్వేలో జిల్లాకు మంచి ర్యాంక్ వచ్చేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓరియం టేషన్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొన్నారు. గత



విద్యాసంవత్సరానికి సంబంధించి టెన్త్ పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ఉపాధ్యాయుల నుంచి ఆయా పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళ్లారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని అన్నిరకాల విద్యాసంస్థల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విజయోస్తూ కార్యక్రమంను రూపకల్పన చేశామని, దీనిద్వారా ప్రత్యేక ప్రణాళిక ద్వారాఉపాధ్యాయులు ముందుకు పోవాలన్నారు. ఆ దిశగా హెచ్‌ఎంలు, ఆయా శాఖల అధికారులు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఈసందర్భంగా ఆదేశించారు. వచ్చే నెల మొదటి తేదీ నుంచి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరగాలన్నారు. డిసెంబరు నెల చివరి వరకు పదవ తరగతి సిలబస్ అయిపోవాలన్నారు. అభ్యాస దీపిక పుస్తకంలో ఉన్న ప్రశ్నలపైన ప్రతీ శనివారం స్లిప్‌టెస్ట్‌లు అలాగే గత ఐదుసంవత్సరాల పరీక్ష పేపర్ల మీద విద్యార్థులకు ఫిబ్రవరి వరకు టెస్ట్‌లు పెట్టాలన్నారు. డిసెంబరు 10నుంచి మోటివేషన్ తరగ తులు నిర్వహించాలన్నారు. అనారోగ్య సమస్యల వల్ల గైర్హాజరు అయ్యే విద్యార్థుల పేరెంట్స్‌తో ప్రత్యే కంగా మాట్లాడుతూ మానిటరింగ్ చేయాల న్నారు. వెనుక బడిన విద్యార్థులను ఆ స్కూల్‌లో ఉన్న టీచర్లకు ఇద్దరు ముగ్గురు విద్యార్థుల చొప్పున అప్పచెప్పి ఆయా విద్యార్థులు స్కూల్‌కు వస్తున్నారా లేదా వారు ఏ సబ్జెక్ట్‌లో వీక్‌గా ఉన్నారు తదితర అంశాల మీద ఉపాధ్యాయులు అవగాహన తెచ్చుకుని పరీక్షల సమయం వరకు ఆయా విద్యార్థులు మెరుగయ్యేలా చూడాలన్నారు. చదువుతోపాటు ప్రతీ విద్యార్థికి మంచి పౌష్టికాహారం అందేలా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలన్నారు.

**- నాస్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చూపేవిధంగా కృషిచేయాలి..:**

జాతీయ సాధనా సర్వే (నాస్) డిసెంబరు 4న దేశవ్యాప్తంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు ఏకకాలంలో జరిగే పరీక్షలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. నెలరోజులపాటు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టి విద్యార్థులను బాగా సిద్ధం చేయాలన్నారు. బోధనతోపాటు విద్యార్థుల హాజరు మీద దృష్టిపెట్టి 3,6,9తరగతి విద్యార్థులందరు పరీక్ష రాసే విధంగా రెగ్యులర్‌గా స్కూల్‌కు వచ్చేలా మానిటరింగ్ చేయాలన్నారు. ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయులు మ్యాథ్స్‌లో పేర్కొన్న సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్దం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో తయారుచేసిన అభ్యసన సామాగ్రిని తరగతి గదిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతీ ఉపాధ్యాయునిపై ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాస్థాయిలో మూడు ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, నవంబరు 8, 21తేదీలలో మరోరెండు పరీఓలు నిర్వహిస్తామని, ఈ పరీక్షల్లో 80శాతంకు పైగా విద్యార్థులు ఆ తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించే విధంగా తరగతి గది బోధన చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన మాక్ టాస్ట్‌ల్లో విద్యార్థుల పురోగతి బాగుందన్నారు. ఇదే స్ఫూర్తితో డిసెంబరులో జరిగే ఫైనల్ పరీక్ష బాగా రాసేలా చూడాలన్నారు. నవంబరు నెలలో నిర్వహించే కాంప్లెక్స్ మీటింగ్‌లలో పాఠశాల వారీగా విద్యార్థుల ప్రగతి ఏ రకంగా ఉందో సమీక్షచేసి ఎక్కడెక్కడ విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వాటిమీద ప్రత్యేక బోధన చేసి ఆ సామర్థ్యం సాధించే విధంగా ఉపాధ్యాయుడు కృషిచేయాలన్నారు. జాతీయ సాధన సర్వేలో అందరు విద్యార్థులు పాల్గొనెలా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఉపాధ్యాయునిపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ కె.రవికుమార్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ జి.చంద్రభాను, ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.రాజు, క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, బాలికా విద్య కోఆర్డినేటర్ గౌసియా, డీసీఈబి అసిస్టెంట్ సెక్రటరీ ఎం.రామరాజు, అన్ని మండలాల ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ విది విధానాలపై ఓపెన్ హౌజ్

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,అక్టోబర్23,ప్రభాతవార్త:*



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారి సేవలను స్మరించుకుంటూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఓపెన్‌హైజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ హాజరై విద్యార్థులకు పోలీస్ శాఖ విది విధానాలు, పోలీస్ స్టేషన్ పనితీరు, ఆయుధాలు, బాంబుస్క్వాడ్ పరికరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్మ్‌డ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు, సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీస్ చట్టాల గురించి, సిసి కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్‌స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ డైవిస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, రోడ్డు నిబందనలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు ఏకె 47, ఎస్‌ఎల్‌ఆర్, కార్బన్, 9ఎంఎం పిస్టల్, బీడి టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్, స్పీడ్ లెజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి, మత్తుపదార్థాల కిట్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పూర్తిగాస్థాయిలో వివరించారు.

-డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు, ట్రాఫిక్ నిబందనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించామన్నారు. డయల్ 100, సైబర్ నేరం జరుగగానే 1930 టోల్‌ఫ్రి నెంబర్‌పై కూడా అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ దేవెందర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిల్లర కాంటాలను అడ్డుకున్న మార్కెట్ సిబ్బంది

**-వార్త కథనానికి స్పందన**

*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

డివిజన్‌లోని దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో చిల్లర కాంటాతో పత్తి కొనుగోలు చేస్తున్న దళారిని మార్కెట్ సిబ్బంది బుదవారం అడ్డుకున్నారు. వార్త పత్రికలో చిల్లరకాంటాలతో చిత్తవుతున్న పత్తి రైతు అనే వార్త కథనానికి స్పందించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ కార్యదర్శి రెడ్యానాయక్‌లు స్పందించి మార్కెట్ సిబ్బందిని గ్రామాలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన రైతు నాగరబోయిన రవి దగ్గర నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన ఎంబాడి రాంబాబు అనే దళారి ఎలాంటి అనుమతులు లేకుండా పత్తిని కొనుగోలు చేస్తుండటం గమణించి అడ్డుకున్నారు. అతని నుంచి కాంటాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో మార్కెట్ సూపర్‌వైజర్ శివకుమార్, సురేష్, సతీష్‌లు ఉన్నారు.

**-చిల్లర కాంటాలపై కఠిన చర్యలు తప్పవు....**

రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని చిల్లర కాంటాలతో పత్తి కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేసే దళారుల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్ అన్నారు. రైతులు తమ పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గుర్తింపు పొందిన అడ్తిదారుల వద్ద విక్రయించుకోవాలని అన్నారు. దళారుల వద్ద మోసపోవద్దని తెలిపారు.



# వరంగల్ తూర్పులో ఘనంగా కొండా జన్మదిన వేడుకలు

**మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**

**సుమారు 5వేల మందితో మెగా రక్తదాన శిబిరం**

**అభిమానం చాటుకున్న నాయకులు**

**రక్తదానాలు, హోమాలు, వేడుకల్లో కొండా అభిమానులు**

**వివాదాలకు దూరంగా పలు సేవా కార్యక్రమాలు**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అభిమానుల ఆత్మీయ నాయకుడు, పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా వరంగల్‌లో పెద్దఎత్తున రక్తదాన శిబిరం, హోమాలు, అన్నదానాలతో అభిమానులు సందడి చేశారు. కార్యకర్తలు కేక్ కటింగ్‌లు ఇలా అనేక కార్యక్రమాలు నగరంలో పలుచోట్ల ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.

**కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీన్‌రాజు ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం పురస్కరించుకుని వరంగల్‌లోని హంటర్ రోడ్డులో గల అన్నపూర్ణేశ్వరి హాల్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 5వేల మంది కొండా అభిమానులు వచ్చి రక్తదానం చేయడం విశేషం.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం, గండమైసమ్మ దీవెనలు, సాయిబాబా ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించిన కాంగ్రెస్ అధిష్టానానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ కర్తవ్యంగా భావిస్తామన్నారు. తమ మీద అభిమానంతో ఇంతమంది పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రక్తదానం అనేది మరొకరికి ప్రాణదానమని, రక్తదానం చేసిన వారు ప్రాణదాతలవుతారని అన్నారు. రక్తదానం చేసిన సుమారు 5వేల మందికి ప్రశంసా పత్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోవింద్రాల గోశాలలో మృత్యుంజ హోమం**

గోవింద్రాల దేవస్థానం పక్కన న్న గోవింద్రాద్రి గోశాలలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావు దంపతులు నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో పాటు రాజకీయ జీవితంలో అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆశిస్తూ హోమం నిర్వహించామని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ్ స్వామి, శ్రీ కాలభైరవ ఆలయ అర్చకులు వరయోగుల మురళీకృష్ణ స్వామి, ప్రసాద్, ఆలయ ధర్మకర్త మరిపెల్లి సంజీవరావు, లీలావతి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**మడిపెల్లి కృష్ణ ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడిపెల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్ర బాలిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక బిజెపి కార్పొరేటర్ గందె కల్పన నవీన్, సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ హాజరై కేక్ కటింగ్ అనంతరం 6,7,8,9 తరగతి చదువుతున్న నలుగురు బాలికలకు ఉచితంగా సైకిళ్లు అందించారు. విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అనిల్, ఆకుతోట శిరీష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**సికెఎం కళాశాల ఆవరణలో..**

కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా సికెఎం ప్రభుత్వ కళాశాలలో కొండా యువసేన వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వినోద్ ఆధ్వర్యంలో కళాశాల వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. నల్గొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా వేడుకలు విజయవంతం చేశారు.








## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మట్టెవాడ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఎ హాల్‌లో ఎంజిఎం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సెంట్రల్ జోన్



డిసిపి షేక్ సలీమా ప్రారంభించారు. మట్టెవాడ, ఇంతేజార్గంజ్ , మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ల అధికారులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో నగరం నుంచి యువత, పోలీసు అధికారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం వారికి సెంట్రల్ జోన్ డిసిపి, ఏసిపి నందిరాం నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, పోషక పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు తుమ్మ గోపి, సుకూర్, వెంకటరత్నం, ఎంజిఎం రక్తనిధి ఇంచార్జి మేరీ, డాక్టర్ దిడ్డి శ్రావణ్ కుమార్, ఎస్ఐలు విఠల్, వెంకన్న, నవీన్ కుమార్, సాంబయ్య, ఎఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువన్ యాప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**భువన్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్ష**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

భువన్ యాప్ ద్వా అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ బుధవారం డిప్యూటీ కమిషనర్లతో భువన్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భువన్ యాప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదు తీరును ఆన్‌లైన్ ద్వారా పరిశీలించిన కమిషనర్ అనంతరం మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) ప్రతి రోజు 150 దరఖాస్తులు నమోదు లక్ష్యంగా ఉన్నాయని, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసేలా డిప్యూటీ కమిషనర్లు నిత్యం పర్యవేక్షించి వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టిపిఎస్‌లు, వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటి మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో :

డిసిసిబి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ల ఇంచార్జీలకు 2024 - 25 సంవత్సరంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సివిల్ సప్లై అధికారిని సంధ్యారాణి గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు నష్టపోకుండా రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు లో గతంలో కంటే ఈ సారి ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్‌గా 500 చెల్లించే క్రమంలో రైతులు మధ్య దళారులకు అమ్ముకుకుండా ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల పనిచేసే సిబ్బందిని పెంచుకొని కొనుగోలు సెంటర్లలో వేరువేరుగా సన్న రకం దొడ్డు రకంకు వేరు వేరును ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు సెంటర్ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వనిబంధనల మేరకు 17 శాతం లోబడి ఉన్న తేమ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలవల్ల ఏ ఒక్క ధాన్యం గింజ తడవకుండా ఉండేందుకు టార్పాలిన్, ధాన్యాలను తూకం కొలిచే యంత్రాలు, తేమశాతం చూసే యంత్రాలు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 రకాల సన్న రకాల వరి ధాన్యాలకు గానూ మనజిల్లాలో 10 నుండి 12 రకాల వరి ధాన్యాన్ని మాత్రమే రైతులు పండించారని, రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని గుర్తించుటలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను ముందుగానే గ్రామ పంచాయితీలలో, ముఖ్య కూడలిలో, రచ్చబండలలో టాంటాములు వేయించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. అకాల వర్షాలు వచ్చినట్లయితే ఒక్క ధాన్యం గింజ కూడా తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుగానే ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్య రాకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవలసిన బాధ్యతను కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినట్లు ఐతే గుర్తించుటకు వీలుగా కొనుగోలు కేంద్రానికి ఒక్కొక్క సెంటర్‌కి ఒక్కొక్క నెంబర్ ఉంటుందని, సెంటర్ నెంబర్ ఆధారంగా ఏ సెంటర్లో ధాన్యం సేకరించినట్లు తెలుస్తుందని తెలియజేస్తూ, ప్రభుత్వ నిబంధనల మేరకు తాలు, తేమ శాతం, ఉన్న ధాన్యాన్ని సేకరించాలని అందుకు భిన్నంగా సేకరించిన సెంటర్ ఇంచార్జీ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా అతను కలెక్టర్ సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించడమైనది. ఒక్కొక్క కొనుగోలు సెంటర్‌కి ఒక్కొక్క ఐడి నెంబర్‌తో పాటు, రైతు ఐడి నెంబర్ / డబ్ల్యూజియల్ అని గన్ని లాపై స్టెన్సిల్‌తో మార్క్ చేయవలసి ఉంటుందని సన్న వడ్ల గన్నికి ఎరుపు రంగు దారంతో, దొడ్డు రకం వడ్ల గన్నికి పచ్చ రంగు దారంతో కుట్టి వేరు వేరుగా ఉండేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగ్లు సరిపడా లేనట్లు అయితే ముందే గుర్తించి ఇండెంట్ పెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

*బచ్చన్నపేట, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అని పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించుకోవాలని, సన్నవడ్లకు 500 బోనస్ చెల్లిస్తామన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలియచేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న అన్ని సబ్సిడీలను ఎత్తేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ అని



ఎద్దేవా చేశారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వకపోవడం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎగనామం పెట్టడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన జాతీయ పార్టీకి సహకరించిన కేసీఆర్‌కు చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు చేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు రైతుల సంక్షేమంకోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుతం సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సీసీ విజయలక్ష్మీ, మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్, ఇజ్జగిరి రాములు, ఆముదాల మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వెంకట్, మసూద్, రమేష్, కృష్ణ, జ్యోతి భాస్కర్, రాజేష్, మహిళ సంఘం సభ్యులు దేవరకొండ లత, భవాని, రజిత, దేవి, వీఏఓ సిద్ధార్థ పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం



## సిద్దేశ్వర ఆలయంలో శ్రీ శివలీలామృతం ప్రవచనం

*బచ్చన్నపేట, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*



శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ నైమిశారణ్య పీఠాధిపతుల వారిచే శ్రీ శివ లీలామృతం గురించి బుధవారం ప్రవచనం చేశారు. గ్రామ భక్తులు ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీ ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

*బచ్చన్నపేట, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు చేస్తేనే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట, బసిరెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో కట్కూరు, బండనాగారం, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ సమేతంతో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, బిగ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యంను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సీఈవో కాశ బాలస్వామి, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, తిరుమల వీవో అధ్యక్షురాలు దంతురి బాలమని, కొనుగోలు కమిటీ నిర్వాహకులు జి.స్వరూప, కె.రాధిక, ఎం.బాలమణి, వీవోఏ ప్రేమలత, లలిత, బసిరెడ్డిపల్లి మహిళా సంఘం సభ్యులు గార్లపాటి భాగ్యలక్ష్మీ, వంగపల్లి కల్పన, చెప్పల భూలక్ష్మ, లక్ష్మీ, ఎద్దు లలిత, వీవోఏ దయ్యాల మాధవి, పలు గ్రామాల్లోను మాజీ సర్పంచ్‌లుమాజీ ఎంపీటీసీల సభ్యులు, పాక్స్ డైరెక్టర్‌లు, పాక్స్ సిబ్బంది, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్

*పాలకుర్తి, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*




పాలకుర్తి మండల కేంద్రం సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటీషన్ దారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామని పాలకుర్తి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దూలం పవన్‌కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా, గుట్కా అమ్మకాలు వంటివాటిపై ప్రత్యేక దృష్టిపెడుతామన్నారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. పాలకుర్తి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని, తనకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

*దేవరుప్పుల, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*




మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వనర్ దాసగాని సుమ అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై మహిళ భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రోజురోజుకు మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో మెరుగానగ పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి సమస్యలు మహిళలకు ఎంతగానో ఇబ్బందికరంగా మారిందన్నారు. పాలకవర్గాలు తక్షణమే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహిళలపై ప్రత్యేకంగా చర్చలు జరిపి రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు మహిళల అవగాహన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు, విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా లోకంగా మేధావులను విద్యార్థులను ప్రొఫెసర్లను ఏకం చేసుకుని ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కో కన్వీనర్ కీర్తన, నాయకులు మానస, ధన్వంతి, చందన, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేటు విద్యాసంస్థలు

*శాయంపేట, అక్టోబర్ 23, (ప్రభాతవార్త*

శాయంపేట మండలం విద్యాశాఖ అధికారి ఇటీవల బాధ్యతలు చేపట్టిన గద్దం బిక్షపతిని మండల ప్రైవేటు విద్యాసంస్థల ప్రధాన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి, కుమారస్వామి, వేద స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్, సోమయ్య, నాగార్జున, స్కూల్ ప్రిన్సిపాల్ గుర్రం అశోక్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.



## సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవ శోభ

*పాలకుర్తి, అక్టోబరు 23 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో హరిహరులు స్వయంభువులుగా కొలువైన క్షీరగిరి క్షేత్రం శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గణపతిపూజ, కలశపూజ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కలశాలతో జలాభిషేకం చేశారు. అనంతరం 108లీటర్ల ఆవుపాలతో సోమేశ్వరుడికి రుద్రాభిషేకం భక్తి పారవశ్యంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల హరినామ సంకీర్తనలతో ఆలయప్రాంగణం మార్మోగింది. అనంతరం గర్భాలయంలో సోమేశ్వరుడికి తీరొక్క పుష్పాలతో విశేష అలంకరణలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన దీపోత్సవంను తిలకించిన భక్తులు మైమరచిపోయారు. ఆరుద్రోత్సవ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు కోటిజన్మల పుణ్యఫలం సిద్ధిస్తుందని ప్రగాఢ విశ్వాసం కలిగి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి చర్చి ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ వడ్డేపల్లి చర్చి సర్కిల్ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ జామ్ కావడం వల్ల వాహనదారులు స్థానికులు ఇబ్బందులకు గురువుతున్నారు. ఈ ప్రాంతము కాజీపేట నుండి కాకతీయ యూనివర్సిటీ అదేవిధంగా హైదరాబాద్ నేషనల్ హైవేకి వెళ్లే మార్గం కావడంతో ట్రాఫిక్ స్థంభించి ఉదయం స్కూల్‌కి వెళ్లే పిల్లలకి ఉద్యోగస్తులకి ఈ ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బందులు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం వల్ల యాక్సిడెంట్లు జరిగిన ప్రాణాలు వదులుతున్నారు. కావున అధికారులు త్వరగా స్పందించి ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను అతిత్వరలో చేపడుతాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణానికి నీటిని పాఖాల నుండి సరఫరా, రోడ్ల అభివృద్ధికి అతి త్వరలో కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట వినియోగదారుల మండలి ప్రతినిధులు తేరాల యుగేందర్, కజాంపురం దామోదర్ ఎమ్మెల్యేని హన్మకొండలోని వారి స్వగృహంలో కలిసి నర్సంపేట పట్టణము మున్సిపాలిటి పరిధిలో సరైన సేవలు అందక గత కొంతకాలంగా నెలకొన్న పారిశుద్ధ్యలోపం గుంతలమయమైన రోడ్డు, చెత్తపేరుకుపోయిన డ్రైనేజ్ వ్యవస్థ కనీస వసతులు లేని వైకుంఠదామం, సరియైన



యాజమాన్యం వసతుల్లేని కూరగాయల మార్కెట్ తదితర ముఖ్యమైన సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అట్టి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ సమస్యలను తీర్చడానికి త్వరలో నిధులు సమకూర్చబోతున్నామని చెప్పారు. ముఖ్యంగా నీటి సమస్యను పాఖాల నుండి తరలించే విధంగా ప్రణాళిక చేశామని అన్నారు. అలాగే నర్సంపేటలో రోడ్లభివృద్ధికి నిధులు రాభోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నర్సంపేట నియజకవర్గ సమస్యలను పరిష్కరించడం కోసం స్థానికంగా ఉన్న ప్రముఖులచే సమావేశం ఏర్పాటు చేసి వారి నుండి నియోజకవర్గ అభివృద్ధికి సూచనలు సలహాలు తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వారు తెలిపారు.

## బీసీ పవర్ మండల అధ్యక్షుడిగా భూస రాజు

*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



నర్సంపేట మండల బీసీ పవర్ మండల అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన భూస రాజుని ఎన్నుకున్నారు. బీసీ పవర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి బీసీ పవర్ నియోజకవర్గ అధ్యక్షులు బానే సుభాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ పవర్ అధ్యక్షులు, బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతే రాజు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీల యొక్క హక్కులను భంగం కలుగున్న ఈ పాలకులకు బీసీలపై సవితి ప్రేమ కనబడుతున్నారని అగ్రవర్ణ రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో నెంబర్ 29ద్వారా బీసీ విద్యార్థుల జీవితాలకు వెలుగు లేకుండా చేయడమే లక్ష్యంగా కుట్ర పన్నుతున్నారని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడుగా భూస రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నుకొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజు మాట్లాడుతూ బీసీల సమస్యలపై బీసీలే పోరాడాలని విషయాన్ని బీసీ ప్రజలు గ్రహిస్తున్నారని ఇక నుండి ఎవరి సమస్యలపై వారే పోరాడవలసిన అవసరం ఉందని. అందుకోసం బీసీల పోరాటంలో బీసీ పవర్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజుగౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత, డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న, రేఖ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్, కార్మిక విభాగం జిల్లా అద్యక్షులు ముటం కన్నీ, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

జిల్లా ఓబీసీ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఓబీసీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ నందనం శ్రీనివాస్‌యాదవ్, జమాండ్లపెల్లి ఆనంద్, నర్సంపేట కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్‌లు పాల్గొన్నారు. పట్టణంలో ఉదయం మున్సిపాలిటీ పరిధిలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, జిల్లా నాయకులు జూలూరి మనీష్, బిజెపి పార్టీ సంయుక్త మోర్చాల సభ్యత్వ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని పలువురితో సభ్యత్వ నమోదును చేపించారు. అనంతరం స్టేట్ ఎగ్జిక్యూటీవ్ నందనం మాట్లాడుతూ ఓబీసీ కేంద్ర మంత్రి వర్గంలో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చోటు కల్పించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు బద్ద వ్యతిరేక పార్టీగా వివరించారు. తెలంగాణలో సీఎం రేవంత్ వ్యతిరేక విధానాలతో ఓబీసీలు విసిగుపోయి బిజెపి పట్ల అకర్షితులు అవుతున్నారని, ప్రస్తుతం బిజెపిలో ఓబీసీలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరేష్, రమేష్, ఓబీసీ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ**

*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నెక్కొండ మండలంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ అధ్యక్షతన చేట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు సంవత్సరాలుగా ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్మెంట్ 8125 కోట్ల రూపాయలు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్తితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వాటిని విడుదల చేసినందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారి చేసింది కానీ మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజురియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, సిద్ధు, బన్నీ, విజేందర్, రాకేష్, రవి, కావ్య, స్రవంతి, దీప్తి, మనీషా, మేఘన, బిందు, అనుప్రియ పాల్గొన్నారు.

## వికలాంగుడికి పొదుపు డబ్బులు అందజేత

*చెన్నారావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో వికలాంగుడి పొదుపు డబ్బులను సంఘ బాధ్యులు బుదవారం అందించారు. గ్రామానికి చెందిన తడుక అనిల్ అనే వికలాంగుడు నేతాజీ వికలాంగుల పొదుపు సంఘంలో సభ్యుడిగా ఉండగా ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. అతనికి సంబంధించిన పొదుపు డబ్బులు రూపాయలు 26వేలు జమ అయ్యాయి. అట్టి డబ్బులను మృతుని సోదరుడు తడుక రాజుకు అందించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్షుడు జట్టబోయిన వీరభద్రయ్య, కార్యదర్శి ఎదురబోయిన రవికాంత్, సభ్యులు పాలకుర్తి శివ, హంస నారాయణ, హంస రామకృష్ణ, ననుమూస నర్సయ్య, దొంతి సంతోష్, దొంతరబోయిన అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## కేంద్ర ప్రభుత్వ పథకాల పరిశీలన

*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



గ్రామీణాభివృద్ధి మానిటరింగ్, ఇవాల్యూషన్ టీమ్ నెక్కొండ మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు గొల్లపల్లి, నెక్కొండ గ్రామాలలో ఉపాధిహామి పనుల పనితీరు, మహిళా సంఘాల పనితీరు పర్యవేక్షణ చేయడం జరిగింది. అందులో భాగంగా రెండు గ్రామ పంచాయతీలలో మహిళలతో సమావేశమై వారు సంఘాల అప్పులు పొంది ఏ విధంగా అభివృద్ధి చెందారు అనేది వారిని అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం వారి షాప్‌లను సందర్శించారు. అదేవిధ:గా ఉపాధిహామి పనులను ఏ విధంగా అమలు అవుతున్నాయనేది అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం వారి షాప్‌లను సందర్శించి అదేవిధంగా ఉపాధిహామి పనులు ఏవిధంగా అమలు అవుతున్నవి అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉపాధిహామి ద్వారా జరిగిన పనులను తిరిగి పరిశీలించారు. పెన్షన్ పొందేవారితో కూడా మాట్లాడి ఇట్టి రిపోర్ట్‌ను కమిటీ కేంద్రానికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎల్ఎం టీమ్ సభ్యులు జయప్రకాష్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, డీపీఎం భవాని, డీపీఎం పరమాత్మ, ఎంపివో సునీల్‌కుమార్, ఏపీవో మండల సమాఖ్య ప్రెసిడెంట్ లావణ్య, ఏపీఎం, సీసీఎస్, టీఎస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, వీవో లీడర్లు, సభ్యులు, వీవోఏలు పెన్షన్ పొందివారు పాల్గొన్నారు.

## నాటు సారా రవాణా చేస్తున్న వాహనాల స్వాధీనం

*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

నాటు సారాను రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పెద్దకోర్పోలు రైల్వే గేటు వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా చెరువుముందరి తండాకు చెందిన జరుపుల మోతిరం మాంగ్య అనే వ్యక్తి నాటుసారా రవాణా చేస్తూ అధికారులను గమనించి వాహనాన్ని వదిలి పారిపోగా వాహనం 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత సూరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలను నిర్వహించగా కున్సోతుతండాకు చెందిన కున్సోతు తిరుమల్ మోత్య అనే వ్యక్తి నాటుసారాను తన ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ పట్టుపడగా ద్విచక్ర వాహనాన్ని 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతినపై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, కానిస్టేబుల్ రామ్మూర్తి, స్వర్ణలత, శివరాజు, నాగరాజు, దిలీప్, హైమద్, రంజిత్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మోడల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**-పాఠశాల అభివృద్ధికి 24 లక్షల రూపాయల మంజూరు..**



*గణపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలను ఎమ్మెల్యేకు విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని తరగతి గదులను పరిశీలిస్తూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గణపురం మోడల్ స్కూల్‌కు ఎస్టీఎఫ్ నిధుల నుండి రూ. 14 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల నుండి రూ. 10 లక్షలు కలుపుకుని మొత్తం రూ. 24 లక్షలు వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంజూరైనటువంటి పనులను కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలిపారు. ఈడబ్ల్యూఐడిసి ఏఈ జీవన్ కుమార్‌కు పనులన్నీ త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ ప్రిన్సిపాల్ సురేష్ బాబు, కో ఆప్షన్ సభ్యులు చోటేమియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మండలాధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సాధ్యం

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**-మేడిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలపై అవగాహన**

*కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. బుధవారం కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఎస్సై మ్యాక అభినవ్ గ్రామస్తులతో సమావేశమై సీసీ కెమెరాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణ దిశగా ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. కావున ప్రతి ఒక్కరు సంఘటితంగా ఏర్పడి సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని కోరారు. గ్రామంలో ఏర్పడే చిన్నచిన్న తగాదాలు, ఘర్షణలు కూడా ఏర్పడకుండా సీసీ కెమెరాలు దోహదపడుతాయని సూచించారు. కార్యక్రమంలో మేడిపల్లి, బస్వాపూర్ గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 14వ వార్డు మున్సిపాలిటీ తాత్కాలిక భవనం షార్ట్ సర్క్యూట్

**-వెంటనే స్పందించిన ఫైర్ స్టేషన్ అధికారులు**

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు జంగెడులో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోగా కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిన ఇంతవరకు కొత్త భవనానికి నోచుకోలేదు.కాగా 14వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ దార పూలమ్మ తమ వార్డు ప్రజలకు మున్సిపల్ సేవలు అందించాలని క్రమంలో తనకు చెందిన ఒక బిల్డింగ్‌ను తాత్కాలికంగా మున్సిపాలిటీకి అప్పగించాలని క్రమంతో తనకు చెందిన ఒక బిల్డింగును తాత్కాలికంగా మున్సిపాలిటీకి అప్పగించింది. ఆ భవనంలోనే శానిటేషన్‌కు సంబంధించిన వర్కర్స్ మరియు సామాగ్రిని ఆ భవనం నుండే తమ కార్యకలాపాలు చేస్తున్నారు. ఈ సమయంలో బుధవారం తెల్లవారుజామున డ్యూటీకి వచ్చిన మున్సిపల్ సిబ్బంది ఆ భవన తాళాలు తీసి బయోమెట్రిక్ మిషన్ ద్వారా విధులకు హాజరై మున్సిపల్ ఉద్యోగులు వారి విధులకు వెళ్లారు. అంతలోనే ఆ భవనానికి షార్ట్ సర్క్యూట్ఐ ఆ భవనంలో ఉన్న 20 బస్తాల బ్లీచింగ్ పౌడర్, సుద్ద, చీపురు కట్టలు, అటెండెన్స్ రిజిస్టర్, బయోమెట్రిక్ మిషన్, తడి మరియు పొడి చెత్త డబ్బాలు పూర్తిగా కాలిపోయాయి...స్థానికులు వెంటనే మున్సిపల్ సిబ్బందికి మరియు జిల్లా కేంద్రంలోని ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఫైర్ అధికారులు అక్కడికి చేరుకొని మంటలు చెలరేగకుండా ఆపగలిగారు.

## గణపురం మండల కేంద్రంలో ఆట స్థలాన్ని కేటాయించాలి

**-ఎమ్మెల్యే గండ్రకు వినతి పత్రం అందజేసిన మండల యువకులు**

*గణపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలో యువతకు ఆట స్థలాన్ని కేటాయించాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు యువకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని పిల్లలు, పెద్దలు ఉదయం వ్యాయామం చేయడానికి మండల కేంద్రంలో సరైన క్రీడామైదానం లేకపోవడంతో ప్రధాన రహదారిపై ఉదయం వ్యాయామం చేస్తున్నారని, అదేవిధంగా పోలీస్, పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకునే యోగులు సరైన ఆటస్థలం లేకపోవడంతో భూపాలపల్లి పట్టణానికి వెళ్లి వ్యాయామ శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు. కావున ఎమ్మెల్యే చొరవతో మండల కేంద్రంలో క్రీడ మైదానం ఏర్పాటు చేస్తే యువకులకు పెద్దలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే గణపురం తహసిల్దార్‌ను సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రౌతు వినీత్, తాళ్లపల్లి సాయి వర్ధన్, పూజారి రాకేష్, శివ, వాజిద్, ఖాసిం, తదితరులు ఉన్నారు.

## విధులకు ఆటంకం కల్గించిన వారిపై కేసు నమోదు..!

*కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

విధులకు ఆటంకం కల్గించిన వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని కాటారం పోలీసులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. 20వ తేదీ రాత్రి సుమారు 9:30గంటలకు కాటారం గ్రామానికి చెందిన రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోష్, దుర్గారావు, రాజవర్ధన్ అను నలుగురు వ్యక్తులు కాటారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ప్రభుత్వ ఆసుపత్రి)కి వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న ఆసుపత్రి సిబ్బందిని దగ్గు మందు కావాలని అడుగగా ఆసుపత్రి సిబ్బంది దగ్గుమందు ఇచ్చిన కూడా అక్కడి నుండి వెళ్లకుండా పైన పేర్కొన్న నలుగురు వ్యక్తులు తాగిన మత్తులో ఆసుపత్రి సిబ్బందితో పాటుగా డ్యూటీ డాక్టర్ అయిన మౌనికని, స్టాఫ్‌నర్స్‌ను కూడా అసభ్యంగా మాట్లాడుతూ, విధులకు ఆటంకం కలిగించిన సంఘటనపై ఈనెల 21న డాక్టర్ మౌనిక ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరుగుతుందని కాటారం పోలీసులు తెలిపారు.

## డిఎంఅండ్‌హెచ్ఓకు బిఆర్ఎస్ నాయకుల వినతి

*కాటారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

కాటారం మెడికల్ ఆఫీసర్ మౌనిక తన విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని బుధవారం బిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు డ్యూటీ సమయంలో సబ్‌సెంటర్స్‌కు సంబంధించిన డాక్టర్‌లతో విధులు చేపిస్తూ తను డ్యూటీలో లేకుండా ఫోటో దిగి వెళ్లిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలి

*ప్రభాతవార్త- సుబేదారి:*





పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. బుధవారం ఉదయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థుల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్లు స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీటిపైన ఆధారపడి చాలా మంది విద్యార్థులు ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిపల్‌లోను ఫీజు రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని అనుమకొండలోని డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నాకు దిగారు. దీనిపై స్పందించి అధికారులు తక్షణమే చర్య తీసుకుంటామని వెల్లడించారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

*గణపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల కవిత రవి దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

<u>మహబూబాబాద్ టౌన్,అక్టోబర్23,ప్రభాతవార్త:</u> పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాగం లోకేష్, వెలుగు శ్రావణ్‌లు డిమండ్ చేశారు. బుధవారం విద్యార్థిని విద్యార్థులతో కలసి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు




గురిచేస్తుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులతో పాటు ప్రైవేట్ కళాశాలల యజమానులు ఆర్థికంగా ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 27లోపు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని లేనియెడల ఛలో ఇందిరాపార్క్ తలపెట్టి హైద్రాబాద్‌ను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. మణికంఠరెడ్డి, బందు మహేందర్, వెంకటేష్, వికాస్,సాయి, ప్రకాష్, అశోక్, ప్రణయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల్లో రక్తహీనతను గుర్తించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

<u>మహబూబాబాద్ నెహ్రుసెంటర్,అక్టోబర్23,ప్రభాతవార్త:</u>



పాఠశాలలో చదివే పిల్లల్లో రక్తహీనతను గుర్తించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక కట్టెల మండి అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించిన వ్యాది నిరోదక టీకాలు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనతను గుర్తించి ఐరన్ పొలిక్ యాసిడ్ మాత్రలను ఇవ్వాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలను పరీక్షించి మాత్రలు ఇవ్వాలన్నారు. వ్యాది నిరోదక టీకాలు ఇచ్చే సమయంలో ఏఏ జబ్బులకు టీకాలు ఇస్తున్నామో తల్లి దండ్రులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా మరల టీకా ఎప్పుడు డ్యూ ఉన్నదో తెలియపరుచాలని తెలిపారు. అలాగే డ్రైడేను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అంగన్వాడి టీచర్, ఆయాలను కోరారు. పిల్లలు వ్యక్తిగత శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం భవిత, లలిత, అంగన్వాడి టీచర్ మాధవి, ఆశలు సరిత, పుష్ప, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయాలి

**-రేషన్‌షాపు నెంబర్ 21ను పర్మినెంట్ చేయాలి**

**-విఘ్నేశ్వర మహిళా పొదుపుసంఘం సభ్యులు**

<u>మరిపెడ,అక్టోబర్23,ప్రభాతవార్త:</u> మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ చౌకదారుల దుకాణం షాప్ నెంబర్ 21ను తాత్కాలికంగా నడుపుతున్న విఘ్నేశ్వర మహిళా పొదుపు సంఘం సభ్యులకు న్యాయం చేయాలని ఆ సంఘ సభ్యులు కోరారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఎంపి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఆర్డివో నర్సింహరావులకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2019నుండి 2024వరకు ఎలాంటి పిర్యాదులు లేకుండా తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. కరోనా మహమ్మారిని లెక్కచేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. గ్రూపు సభ్యులం పది మంది కేవలం రేషన్ దుకాణం మీదనే ఆధారపడి జీవిస్తున్నామని మాకు ఉన్న తాత్కాలిక రేషన్‌షాపు 21ను పర్మినెంట్ చేసి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు జ్యోతి, భాగ్యమ్మ, శ్రీమతి, కనకలక్ష్మి, శోభ, అనూష, కృష్ణవేణి, నితీష, హారిక, జ్యోతిలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం

<u>కురవి,అక్టోబర్23,ప్రభాతవార్త:</u> భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి తమవంతు కిసాన్‌పరివార్ ఆధ్వర్యంలో తమ వంతు సహకారం అందిస్తామని కిసాన్ పరివార్ సిఈవో వివేక్ అన్నారు. బుధవారం వీరభద్రస్వామి వారిని సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత మహిమాన్వితమైన భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి, అమ్మవారి కృప ఎల్లప్పుడూ కిసాన్ పరివార్‌పైన, ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**-సిఐ రాజ్‌కుమార్‌గౌడ్**

<u>మరిపెడ,అక్టోబర్23,ప్రభాతవార్త:</u>



పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరి ంచుకొని బుధవారం రాజీవ్‌గాంధీ సెంటర్ నుండి కార్గిల్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేసేది ఒక్క పోలీస్ మాత్రమే అన్నారు. విదినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు లను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ర్యాలీలో ఎస్సైలు సతీష్‌కుమార్, సంతోష్‌కుమార్, ఝాన్సీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భ్రష్టుపట్టిన రాజకీయాల్లో దేశానికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం

<u>గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:</u>



ఏటకో పార్టి, పూటపూటకు పార్టీలు మారే ప్రస్తుతం ఉన్న స్వార్థపూరిత రాజకీయాలలో దేశప్రజలకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరినాయక్, సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం అన్నారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో బుధవారం గడ్డం అశోక్ అద్యక్షతన గోపాలపురం శాఖాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నమ్ముకున్న సిద్దాంతాల కోసం ఎన్నో త్యాగాలు చేస్తు, ఎన్నో ఒడిదొడుకులు, అనేక ఇబ్బందులు ఎదురైనా నమ్ముకున్న కమ్యూస్టు సిద్దాంతాన్ని భావితరాలకు అందించడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలమద్యనే తిరుగుతు సమస్యలను నిత్యం అద్యయనం చేస్తు వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గోపాలపురం గ్రామలంఓ పార్టిని గెలుపించుకొని తీరి పూర్వవైభవాన్ని తీసుకరావడానికి పార్టిశాఖ అహర్నిషలు శ్రమించాలని కోరారు. తొలుత సీనియర్ నాయకులు ఇమ్మడి లక్ష్మయ్య పార్టి జెండాను ఎగురవేయగా, ఏచూరి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవిందు, బొబ్బా ఉపేందర్‌రెడ్డి, చింతా ఎల్లయ్య, రామారావు, జడశ్రీను. వీరభద్రం, నవీన్, రవి, కొండల్‌రావు, వీరభద్రం, ఉపేందర్, శ్రీను, అలవాల రామకృష్ణ, సంగు నాగరాజు, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## మహబూబాబాద్ డిటీవోగా భద్రునాయక్

<u>మహబూబాబాద్,అక్టోబర్23,ప్రభాతవార్త:</u>



మహబూబాబాద్ జిల్లా డిటివోగా బానోత్ భద్రునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన భద్రునాయక్ ప్రస్తుతం జగిత్యాల నుండి మహబూబాబాద్‌కు బదిలీపై వచ్చారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్**

**-సిఐ రవికుమార్**

<u>బయ్యారం,అక్టోబర్23,ప్రభాతవార్త:</u>



పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు బుధవారం బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఓపెన్ హౌజ్‌లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ విధివిదానాలు, ఆయుధాల వినియోగం, ట్రాఫిక్, షీటీం, భరోసా, డయల్ 100పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి, గార్ల ఎస్సై జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏర్ని వెంకటేష్ మరణం ఆదివాసి ఉద్యమాలకు తీరని లోటు

<u>బయ్యారం,అక్టోబర్23,ప్రభాతవార్త:</u> సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి బాలాజిపేట గ్రామ కమిటీ నాయకుడు, పిసా చట్టం అధ్యక్షుడు కామ్రేడ్ ఎర్ని వెంకటేష్ అకాల మరణం ఆదివాసి ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని బాలాజిపేటలో ఏర్పాటు చేసిన సంతాపసభలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్ధి బండారు ఐలయ్యతో కలసి మాట్లాడుతూ వెంకటేష్ చిన్నతనం నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్శితుడై పార్టీలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి నిర్వహించే ప్రజాపోరాటంలో క్రీయాశీలక పాత్ర పోషించాడన్నారు. ప్రశ్నించే గొంతులను నిర్భందించి జైల్లో బందిస్తున్నారని ప్రజల తరుపు మాట్లాడేవారు తగ్గిపోతున్న క్రమంలో వెంకటేష్‌లాంటి వారు మరణించడం బాధాకరం అన్నారు. ఈ సంతాప సభలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, రామగిరి బిక్షం, రామచంద్ర, మురళి, రమేష్, శ్రీనివాస్, సహదేవ్, సతీష్, వెంకన్న, సునిత, రామదాసు తదితరులు పాల్గొన్నారు.



# అనాధ వృద్ధులు,వికలాంగులను ఆదరించాలి

తొర్రూరు,అక్టోబర్ 23,(ప్రభాతవార్త)

అనాధ వృద్ధులు,వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు,బట్టలు,బెడ్ సీట్లు,పిల్లలకు నోట్ పుస్తకాలు,స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు,బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు.బాలక్క



సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100 మంది అనాధ వృద్ధులు,వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సహకరించిన దాతలకు బాలవికాస తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ,మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె.శైలజ, శోభారాణి, ఎం.సరిత, దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రాజు,కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్,వద్ది కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, ఆస్మా,రమేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

నర్సింహులపేట,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



ఉపాధ్యాయులు తప్పనిసరిగ్గా సమయపాలన పాటించాలని స్థానిక ఎంఈఓ రామ్మోహన్‌రావు ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం మండలంలోని పెద్దనాగారం ప్రాథమిక పాఠశాల అమర్‌సింగ్ తండా,వస్రాం తండా,గోలుబొడ్డు తండ పాఠశాలలను సందర్శించి అనంతరం పెద్దనాగారం పాఠశాల ఎచ్ఎం నెలలో ఎక్కువ సెలవులు వినియోగించుకోవడం సరికాదని,పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు పాఠశాలకు ఉపాధ్యాయులు సమయానికి విచ్చేసి ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో భోదనజరుగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం జానకి, సుమన, సిఆర్పి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

ఇనుగుర్తి,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)




గుండెపోటుతో మండల కేంద్రంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి ఎల్లయ్య(50) ప్రతిరోజు మాదిరిగానే ఉదయం లేచి కాలకృత్యాలు తీర్చుకుని,ఓ కిరాణం షాపుకు వెళ్ళి పాలప్యాకేట్‌ను తీసుకొచ్చి ఇంట్లోని మంచంపై సేదతీరుతూ ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే తుది శ్వాస విడిచినట్లు కుటుంబీకులు తెలిపారు.మృతునికి భార్య వెంకటమ్మ,కుమారుడు,కుమార్తెలు ఇద్దరు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శా

నెల్లికుదురు,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్ తండ్రి మృతుడు మద్ది వీరయ్య చిత్రపటానికి,మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన రాహుల్‌గౌడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళ్ళర్పించి,కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కానం లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు జెల్ల వెంకటేష్,రాస వెంకట్‌రెడ్డి, పెరుమాండ్ల శంకర్,పెరుమాండ్ల మల్లేశం,రేఖ అశోక్, గుగులోతు బాస్కర్,శ్రీను,చీకటి జగదీష్,సమరం,మాదిరి ప్రశాంత్, బీముడు, గొట్టిముక్కుల నరేందర్‌రెడ్డి,పొన్నం రాము పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవేట వెంకటేశ్వర స్వామికి దోపోత్సవం, శ్రీచక్ర స్నానం

### -పుష్పయాగం పన్నెండు సేవలతో

### ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

గార్ల, అక్టోబర్23 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపాన సాక్షాత్తు తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వేటమార్గాన వచ్చి వెలసి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి దోపోత్సవం, గజవాహన సేవా, శ్రీసుదర్శన చక్రస్నానం వేదపండితులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యుల అర్చకబృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భాగాంగా ముగింపు రోజైన మంగళవారం ఆలయంలో శ్రీదేవి, భూదేవి, స్వామివారికి అభిషేకాలు జరిపించి, పట్టువస్త్రాలు, పూలతో ఘనంగా అలంకరించారు. ఉ.గం.8.05లకు దోపోత్సవం, గం.10:00లకు శ్రీచక్రస్నానం, వంటి ఘట్టాలను భక్తిగా నిర్వహించి అంగరంగవైభవంగా అలంకరించిన గజవాహనంపై స్వామివారి, అమ్మవారలను ఆలయ ప్రాంగణంలో సేవ నిర్వహించారు. సాయంత్రం గం.6:15ని.లకు ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం, దేవతోద్వాసనము, ద్వాదాశారాధనలు, ద్వాదశసేవలు, ధ్వజారోహణము, ఏకాంతసేవ, పండిత సన్మానము, మహదాశీర్వచనము ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, ఆలయకమిటి మాజీ చైర్మన్ భూక్య కస్నానాయక్, లక్ష్మీ దంపతులు, ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి పారువేటకు వెళ్ళిన శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారు జంతువును వదించగా తెల్లవారు జామున నిత్యంహోమ పూజలు అందుకున్న స్వామివారిని వంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, విష్ణువర్ధనా చార్యులు, నందకిషోరచార్యులు, వేదమంత్రోత్స రణాలు, సన్నాయి, మేళతాళాల నడుమ శ్రీదేవి, భూదేవి, శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలోని కోనేటిలో దోపోత్సవం (దొంగలదోపిడి) కార్యక్రమాన్ని భక్తుల, ప్రముఖుల నడుమ భక్తిగా జరిపించారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్థంబం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించి, తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని ఆలయప్రవేశం చేయించడం ఆనవాయితీ. స్వామివారికి ప్రీతిప్రాప్తుడైన భక్తుడు స్వామివారి కార్యం కోసం చౌర్యం చేసి మొక్కులు చెల్లించుకున్న విధానంను బ్రహ్మోత్సవాలలో చివరి ఉత్సవం దోపోత్సవం దృశ్యమాలికగా దర్శనమిచ్చాయి. భూలోకానికి విచ్చేసిన బ్రహ్మాది దేవతలను మద్యాహ్నం దేవాలయ ధ్వజస్తంభం వద్ద వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి అతిలోకానికి సాగనంపడంతో బ్రహ్మోత్సవాలు సంపూర్ణంగా ముగుస్తాయని, వారం రోజుల పాటు నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలు ఇక్కడికి విచ్చేసి పూజలు అందుకుంటారని, స్వామివారి భక్తుల అచంచల విశ్వాసమని అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలను ముగించుకొని శ్రీవారు అమ్మవారలతో గార్ల ఆలయానికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించిన పోలీస్‌శాఖ, మాజీసర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్దలు, భక్తులు, ప్రజలకు ఆలయ నిర్వహణ అధికారిణి ఆర్.సమత, ఆలయఅర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటి మాజీ చైర్మన్ భూక్య కస్నానాయక్ లక్ష్మీ దంపతులు, కోట వంశస్తులు కోట పాపారావు, అర్చకులు, కుటుంబసభ్యులు, ప్రముఖులు, భక్తులు, తదితరులున్నారు.

## రూ.50వేల వెండి వస్తువులు బహుకరణ

నర్సింహులపేట,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రిపై స్వయంభుగా వెలిసిన వెంకటేశ్వరస్వామికి మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ మేరుగు సత్యనారాయణ తనయుడు భరత్‌శ్రీవాణి దంపతులు స్వామివారికి రూ.50వేల వెండి పాదుకలు,పూలు,పీఠం తదితర వస్తువులను బహుకరణ చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగరీత్య విదేశాల్లో స్థిరపడిన భరత్ తన మొక్కులు సమర్పించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు నందనాచార్యులు,రాంబాబులే దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేరుగు విమల తదితరులు పాల్గొన్నారు.

## విధులపై విద్యార్థులకు అవగాహన అవసరం

తొర్రూరు,అక్టోబర్ 23,(ప్రభాతవార్త)



పోలీసు శాఖ నిర్వహణ,సిబ్బంది విధులు,ఉపయోగించే వాహనాలు, ఆయుధాలు,సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన ఉండాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌ను సిఐ ప్రారంభించారు.పోలీసులు వినియోగించే తుపాకులు,ఆయుధాలపై ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు.పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,వారు చేసిన సేవలను గుర్తు చేశారు.ఓపెన్‌హౌస్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తాయని,పోలీసుశాఖపై అవగాహన పెంచేందుకు దోహదపడుతాయని చెప్పారు.విధి నిర్వహణలో ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలను గుర్తించుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు.శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాధాలపై రైతులకు అవగాహాణ

నర్సింహులపేట,అక్టోబర్ 23, (ప్రభాతవార్త)

పొలం బాట కార్యక్రమంలో బాగంగా మండలంలోని గోపతండాలో విద్యుత్ ప్రమాధాలపై రైతులకు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తొర్రూరు విద్యుత్ డిఈ మధుసూదన్ మాట్లాడుతూ...గృహ,వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ఏలాంటి అతుకులు లేకుండా,పంపుసెట్ల వద్ద స్టాటర్ డబ్బాలు ఇనుపవి కాకుండా ఫైబర్‌బాక్సులను అమర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ పాండు,లైన్ ఇన్‌స్పెక్టరన మల్సూర్,లైన్‌మెన్ లింగయ్య,అసిస్టెంట్ లైన్‌మెన్ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివాద రహితంగా సమగ్ర కుల గణన చేపట్టాలి

### ఇడబ్ల్యుఎస్ వల్ల బిసి విద్యార్థులకు నష్టం
### జిఓ నం 29ని పూర్తిగా బహిర్గతం చేయాలి
### బిసి రాజ్యాధికార సమితి సమావేశం డిమాండ్

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముంజాల రాజేందర్ డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం నిర్వహించిన సమితి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బిసిల సంఖ్యకు తగినట్లుగా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఇడబ్ల్యుఎస్ వల్ల బిసి విద్యార్థులకు ఎంతో నష్టం జరిగిందని, భవిశ్యత్తులో కూడా దీని వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఇడబ్ల్యుఎస్‌ను రద్దు చేసే వరకు బిసి సబ్బండ వర్గాలు ఉద్యమించాలన్నారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా ప్రభత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిఓ 29ని పూర్తిస్థాయిలో బహిర్గతం చేయాలని



డిమాండ్ చేసారు. బిసి విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగినా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిసి వర్గాల నుండి ఖచ్చితంగా నాయకత్వాన్ని గెలిపించుకోవాలని, రానున్న అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో పెద్ద సంఖ్యలో బిసిలనే గెలిపించుకోవాలని కోరారు. ఇందుకొరకు బిసి సబ్బండ వర్గాలు అంకితభావంతో పాటు పడాలని అన్నారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పెదకాసు కుమారస్వామి, గండి వీరేందర్, కట్ల విష్ణు, జూలూరి రమేష్, చాగంటి మంజుల, ఏరుకొండ హైమావతి, జ్యోతి, మండలానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో బిఆర్ఎస్ ఉపవాస దీక్ష

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం గూడూరులో కూడా పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఈ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, కళ్యాలక్ష్మి పథకంలో రూ.లక్ష నగదుతో పాటు తులం బంగారం ఇవ్వడంలేదన్నారు. ఆరు గ్యారంటీల హామీలో భాగంగా మహిళలకు ప్రతి నెల ఇస్తామన్న రూ.2500, వృద్దులకు రూ.4 వేల పెన్షన్ వెంటనే అమలు



చేయాలన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, అధిష్టానం పిలుపు మేరకు 48 గంటల పాటు తమ దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్‌రావు, రహీంపాషా, నర్సింహనాయక్, ఎల్లయ్య, సురేష్‌నాయక్, అశోక్, నాగేంద్రబాబు, రాజు, కుమార్, వెంకటేశ్వర్లు, స్టాలిన్, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులతో సంబంధం లేదు

*కేసముద్రం, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ఈ మధ్యకాలంలో కేసముద్రం మండలంలో ఎంసిపిఐ పార్టీ పేరు చెప్పుకొని కొంతమంది వ్యక్తులు పత్రికా ప్రకటనలు ఇస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ ధృష్టికి వచ్చిందని, అలాంటి వ్యక్తులతో ఎంసిపిఐయు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ జిల్లా కార్యదరు ్శలు కంచ వెంకన్న, నూకల ఉపేందర్‌లు అన్నారు. కేసముద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ విధంగా వ్యవహరిస్తున్న ఈ వ్యక్తులను గతంలోనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రజలు, వాణిజ్య, వ్యాపార వర్గాలు గమనించాలని కోరారు. పార్టీ పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న విధానాన్ని గుర్తించాలని కోరారు. ఎంతోమంది త్యాగాల పునాదుల మీద ఏర్పడిన ఎంసిపిఐ పార్టీ పేరును అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. పార్టీ పేరుతో ఎవరు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా వారిపై పార్టీ నుండి పోలీసు కేసులు




పెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గత ఆగస్టులో కొంతమందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. పార్టీ పేరుతో పబ్బం గడుపుకునే ప్రయత్నం చేసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కటకం బుచ్చిరామయ్య, గంద్రకోట యాకయ్య, దారావత్ రమేష్, వేల్పుల వెంకన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్ మృతి

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ హెల్పర్ పెనక యాకమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఐసిడిఎస్ అయోధ్యాపురం సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారితో పాటు పలువురు అంగన్వాడీ టీచర్లు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత ్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా అందించే సాయం రూ.10వేలు ఆమె కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ, మంగమ్మ, రఫియా, ఉమ, స్వరూప, మంజుల, విజయ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## మాలల మహాపాదయాత్రకు తరలిరావాలి

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల ఐక్యతకు మద్దతుగా ఈనెల 25న భద్రాచలంలో నిర్వహిస్తున్న మాలల మహా పాదయాత్రకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. ఈమేరకు గూడూరులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. మహాపాదయాత్రకు మానుకోట జిల్లాలోని అన్ని మండలాల నుండి మాలలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె రాములు, దోమ ఉపేందర్, నూనె కృష్ణ, సత్యం, ఉపేందర్, శాంతివర్ధన్, స్టాలిన్, కరుణాకర్, శేఖర్ పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో బుధవారం గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కాగా పోలీసులు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలను వారికి చూపించి వాటి పనితీరు, వాటిని ఉపయోగించే తీరు గురించి వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే విధుల గురించి వివరించారు. వివిధ విభాగాలను విద్యార్థులకు చూపించారు. విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బాబురావు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పొనుగోడులో మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడులో ఏర్పాటు చేసిన దివంగత మాజీ సర్పంచ్ నలమాస వెంకన్న విగ్రహాన్ని పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి బుధవారం ఆవిష ్కరించారు. గత సంవత్సరం నలమాస వెంకన్న హఠాన్మరణం చెందగా మొదటి వర్ధంతి సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం చేపట్టారు.



విగ్రహదాతగా ఉన్న పిఎసిఎస్ చైర్మన్ చేతుల మీదుగా ఈ విగ్రహావిష్కరణ చేపట్టారు. వెంకన్న గృహంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న చల్లా లింగారెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

కొడుకులు లేకున్నా కూతుర్లే తమ తల్లి అంతిమ సంస్కారాలను ఘనంగా నిర్వహించారు. అంత్యక్రియల్లో కూతురే తల్లికి తల కొరివి పెట్టి కన్న రుణం తీర్చుకుంది. ఈ సంఘటన గూడూరు



మండల కేంద్రంలో జరిగింది. గూడూరుకు చెందిన వేములపల్లి యాదగిరిమ్మ (దివంగత వెంకటనారాయణ భార్య)కు ఇద్దరు కూతర్లు కాగా వివాహానంతరం వారు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. యాదగిరిమ్మ కూడా తన శేష జీవితాన్ని వారి వద్దనే గడుపుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. కాగా ఆమె మృతదేహాన్ని బుధవారం గూడూరులో ఉన్న వారి స్వగృహానికి తరలించారు. అదే రోజు కుటుంబ సభ్యులు, బంధువల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించగా చిన్న కూతరు జ్యోతి తన తల్లికి తలకొరికి పెట్టి అంతిమ సంస్కారం పూర్తి చేసారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన పత్రి నరసయ్య ఇటీవల మృతి చెందగా ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేసారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కట్ల నరేందర్‌రెడ్డి, బొడ్డు వెంకటయ్య, పాల్యా సురేందర్, ఆదొండ యాకస్వామి, సాయిలు, కుమారస్వామి, కొమురయ్య, మునేష్, లింగయ్య, రాజు పాల్గొన్నారు.

# బాలికలు క్రీడల్లో ప్రతిభను చాటాలి

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త- సుబేదారి:*

బాలికలు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమైన ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుదవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మహాత్మజ్యోతిపూలే తెలంగాణ వెనుకబడిన తరగతి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మజ్యోతిబాపూలే పాఠశాల అండర్-17 బాలికల క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య ముఖ్య అతిథిగా హాజరై ముందుగా మహాత్మజ్యోతిబాపూలే సావిత్రబాయి పూలేల చిత్రపటాలకి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాజ్యోతిన వెలిగించ జిల్లా స్థాయి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు మార్చ్‌పాస్ట్‌ను నిర్వహించారు. క్రీడాకారిణులతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన 600కు పైగా మంది విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వివిధ క్రీడాంశాలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో బాలికలు క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. గత నెలలో ఇదే పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసినప్పుడు విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం తాను గమణించానని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్న నిఖిల్ జరీన్, దీప్తి, జీవంత్‌లను బాలికలు ఆదర్శంగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలన్నారు. నిఖిల్ జరీన్‌కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపిడివో గుండె బాబు, మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ వెంటప్రసాద్, కమలాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య, ఇతర పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఓదెల మల్లయ్య, తదితరులతో పాటు ఉపాధ్యాయులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




# అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టరిత్యాచర్యలు తప్పవు

## -డీసీపీ రాజమహేంద్రనాయక్

*జనగామ టౌన్, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ముందస్తు చర్యలలో భాగంగా సీపీ ఆదేశాల మేరకు బుధవారం జనగామ జిల్లాలో బాణాసంచా దుకాణదారులు, రిటైల్‌షాపు, గోడౌన్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ దుకాణాదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు వివరించారు. తాత్కాలిక బాణసంచా విక్రయాలకు అనుమతికోసం ఆసిక్తకలిగిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్‌ఓసీతోపాటు ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లయితే స్థల యజమాని అనుమతిపత్రం, అలాగే ప్రభుత్వ స్థలంలో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతిపత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు అయితే పక్కవారి అనుమతితోపాటు పక్కభవన బ్లూప్రింట్‌తోపాటు ఎస్‌బీఐ, అదాలత్‌శాఖలో రూ.800ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు బ్యాంక్ చాలన్‌తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 23వ తేదీలోపు చేసుకోవాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారన్నారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం జిల్లా ఫైర్ అధికారి మాట్లాడుతూ దుకాణదారులు తగిన జాగ్రత్తలు తీసుకొనిఎటువంటి ప్రాణ నష్టం ఆస్తినష్టం ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. దుకాణదారులందరూ ఫైర్‌సేఫ్టీకి సంబంధించిన పరికరాలను నీరు, ఇసుకను అందుబాటులో ఉంచుకొని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ లు పి.పార్థసారథి, భీమ్‌శర్మ, జిల్లా ఫైర్ అధికారి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, నర్మెట సీఐలు దామోదర్‌రెడ్డి, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బయ్య, ఎస్ఐలు రాజేష్ తోపాటు బాణాసంచా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.





# కొనుగోలు కేంద్రాలు పక్బందీగా నిర్వహించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

రైతులు నష్టపోకుండా రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని, కొనుగోలు కేంద్రాల నిర్వహణ పక్బందీగా చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం డిసిసిబి సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలకు 2024-25లో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రంజెటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్‌గా చెల్లించే క్రమంలో రైతులు మధ్యదళారులకు అమ్ముకోకుండా ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని పెంచుకుని కేంద్రాల్లో సన్నరకం, దొడ్డు రకం వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకు కేంద్రాల నిర్వాహకులు పక్బందీ ఏర్పాటు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఒక్కో కొనుగోలు కేంద్రానికి ఒక్కో ఐడినెంబర్‌తో పాటు రైతు ఐడినెంబర్ వరంగల్ అని గన్నీలపై స్టెన్సిల్‌తో మార్కు చేయవలసి ఉంటుందని సన్నవడ్ల గన్నీకి ఎరువు రంగు దారంతో, దొడ్డురకం వడ్ల గన్నీకి పచ్చరంగు దారంతో కుట్టి వేర్వేరుగా ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు సరిపడా లేనట్లయితే ముందే గుర్తించి ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ, సివిల్ సప్లై అధికారిణి సంధ్యారాణి, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

# సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ సి.నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయం నుంచి బీసీ కమిషనర్ సభ్య కార్యదర్శి బాలమాయదేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇది అన్నివర్గాలకు చెందిన సర్వే అని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు సీఎం తెలియచేశారన్నారు. నవంబరు 2వ తేదీన ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ కలెక్టరేట్‌లో పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు పాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాలలో సామాజిక, ఆర్థిక రాజకీయ విశ్లేషణ సర్వేపై అవగాహన పర్చాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌ను సమగ్రంగా పూరించి ఐదుసెట్లను హన్మకొండ కలెక్టరేట్‌లో నవంబరు 2వ తేదీన సమావేశం ఉదయం 10గంటల నుంచి నాలుగు గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బీసీ కమిషన్‌కు అందచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి....

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2024-25 వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా పౌర సరఫరాల సంస్థ శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ,తూనికలు కొలతలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. సన్న మరియు దొడ్డు రకం ధాన్యాలను సకాలంలో, వేరువేరు కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయడానికి కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, రకాలను గుర్తు పట్టేందుకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు చర్యలతో పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణను మండల, జిల్లా అధికారులు పర్యవేక్షణకు నియమించనున్నట్లు తెలిపారు. రవాణాకు ఓపిఎంఎస్ ఎలాంటి తప్పులు లేకుండా నమోదులు చేయాలని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం గుర్తించడానికి వీలుగా పరికరాలు ద్వారా పరిశీలన చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్‌వేర్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని ఆయన ఆదేశించారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సన్న దొడ్డు, రకాలు గుర్తించడం, కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, డిఆర్‌డిఓ అవినాష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తూనికల కొలతలు శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

